



జ్ఞాన యోగం


విచారణ

మృత్యుంజయము – సోక్రటీస్ ప్రవచనము









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050015471

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ సనాతన గ్రంథమాల   ప్రసూనము ౩

మృత్యుంజయము

[సోక్రటీసు ప్రవచనము]

తపోనంద స్వామి

శ్రీ సనాతన గ్రంథమాల ప్రసూనము ౩

శుక్ల నామ సం॥ ఆశ్వయుజమాసము

మృత్యుంజయము

“ హంసలకు మరణ మాసన్నమైనదని తెలియవచ్చినప్పుడు, పూర్వముకంటె బిగ్గఱగా నెలుగెత్తి గానము చేయును. ఏలన అవి తమ స్వామియగు భగవంతుని సన్నిధానమునకు బోవుచుంటిమను నానందముతో నిండిపోవును. ...నేనీ హంసలకు సహచర భక్తుడను; వాని దైవతమునకే నేనును స్వార్పణము చేసికొనియున్నవాడను......ఈ జీవనమును బాసిపోవుటలో నేను పక్షులకంటె హెచ్చుగ దిగులు పడుటలేదు.”

రజత ముద్రాక్షరశాల : తెనాలి.

1929.

వెల 0—3—0

పీఠిక.

ఈ గ్రంథమాల ప్రకటనను ప్రారంభించి రెండు నెల లైనను కాలేదు. అయినను ఆంధ్రసోదరులత్యుత్సాహముతో దీనికి స్వాగతమొసంగుచు, నింతస్వల్ప మూల్యమునకు మిగుల నమూల్యములగు సద్బోధలుగల గ్రంథములు లభింపజేయు చున్నందుకు ధన్యవాదముల గావించుచున్నారు. వారియా దరణ కర్హులమగుటకు మాకొకటేమార్గము కలదు. సకాల మున, చక్కని విషయములతో గూడిన గ్రంథములను, వాగ్దానము ప్రకారము పాఠకుల కందజేయుటయే. అటులనే చేయుదుముగాక!

సంవత్సరమునకు 300 పుటలును, ఒక్కొకసంచికకు 50 పుటలును నిర్ణయించుకొంటిమి. కాని అదిసాధ్యపడునటుల గాన్పించదు. మొదటి ప్రసూనమునందే దాదాపు 70 పుట లున్నవి. ఈ రెండవదానిలోను రమారమి అన్నిపుటలుండవలసి వచ్చినది. గ్రంథవిస్తరభీతిచేత, మిగుల చిన్న చిన్న వాక్య ములతో సంభాషణరూపమున నున్న మూలగ్రంథమును ఎంత సంగ్రహపఱచినను, విషయగ్రహణమునకు భంగమురాకుండ నింకను తగ్గించుటకు వీలుపడినదికాదు.

అయినను రాబోవు గ్రంథములందు ఏబదేసి పుటలకు తగ్గకుండనే ప్రకటించుచు, చందా నొక్కరూపాయిగనే నిలుప నిశ్చయించితిమి. ఇక పాఠక. సోదరులగూర్చి మేము చేయు విన్నపమొక్కటిగలదు. ఈ గ్రంథభావములు విస్తారముగ ప్రచారములోనికి వచ్చుటకొఱకు తమతమ బంధుమిత్రాదులను చందాదారులగుటకై ప్రోత్సహింపఁగోరుదుము. అంతకంటెను ముఖ్యముగ నీగ్రంథములఁగైకొను వారెల్ల తాము వీనిని చదువుటేగాక, సాధ్యమైనంతమందిచేత, స్త్రీలచేతను పురుషుల చేతనుగూడ, చదివింతురు గాకయని కోరుచున్నాము. అటుల చేయువారందఱును మాయుద్యమమును సఫలముచేసి మాకృతజ్ఞకు సదా పాత్రులగుదురు!

తమచందాధనము నింకను చెల్లించియుండనివారు తత్క్షణమే పంపఁబ్రార్థితులు.

ఇట్లు

కందేపు నరసింహాము

మేనేజరు.

మృత్యుంజయము.

'సోక్రటీస'ను వారొక మహాతత్వవేత్త. గ్రీసుదేశీయుడు. ఆదేశపు మూఢవిశ్వాసముల ఖండించి, శుద్ధమగు పారమార్థికబోధలను జేయసాగెను. ప్రాచీనమతభంగమగు నుపదేశములగావించు చుండెనను అభియోగము వానిపై మోప, న్యాయాధిపతులు విషమునిచ్చి మరణము పాల్సేయు దండనను విధించిరి. ఆమహానీయుడు విషమునుద్రావి మరణింపనున్న దినమున, తనశిష్యులతోడను, చెరసాలలో దననుచూడవచ్చిన వారితోడను మరణరహస్యముల గూర్చియు, తత్వజ్ఞుల పరమావధినిగూర్చియు ముచ్చటించిన విధమును దెలియుదుముగాక. సంభాషణ రూపమున కడుహృద్యముగ నుండును గ్రంథవిస్తరభీతిచేత, సంగ్రహించి వ్రాయుచున్నారము.

సుఖదుఃఖములజంట

సోక్రటీసు (ఉదయమున చెఱసాలలో) పక్కపైనిగూర్చుండి, కాలును ముడుచుకొని దానిని రుద్దుకొనుచు, అచ్చటివారితోనిట్లనెను.—నరులు 'సుఖము' అనిచెప్పునది యెంతచిత్రమైనది! దానికిభిన్నముగాదోచు దుఃఖమునకును దానికిని గల సంబంధము చాలవిచిత్రముగనుండును! అవిరెండును నరునకొకేసారియనుభవమునకు రావు; కాని అవిరెండును భిన్నవిషయములయ్యు, వానికొనలు కలిపి ముడివేయబడినట్లు, నరుడొకదానిని కైప్రయత్నించి దానినిసంపాదించుకొనినప్పుడు, రెండవదానిని

కూడవిధిగా స్వీకరింపవలసినవాడగుచున్నాడు. 'ఈ సవు'కవి యీవిషయమును గ్రహించియుండిన యెడల, సుఖదుఃఖములు రెండును పోట్లాడుకొనుచుండ భగవంతుడు చూచి, వానికి సఖ్యతకూర్ప ప్రయత్నించెననియు, సఖ్యతపొసగకుండుటచేత విసిగి, తోకలనుకలిపి ముడివేసి విడిచెననియు, ఆకారణముచేత వానిలో నొకటినసునికడకువచ్చు నపుడు రెండవది కూడ తప్పకవచ్చుచుండుననియు; ఒకకట్టుకథనల్లి వ్రాసియుండెడివాడు. నాస్థితిఅట్లున్నది. సంకెళ్లువేసియుంటచేత నాకాలికి నొప్పికలిగియుండెను; ఇప్పుడో (కాళ్లురుద్దుకొనటచేత) నానొప్పికి వెనువెంటనే సుఖమువచ్చినట్లు కాన్పించుచున్నది.

మరణసమయమున కవనము.

అచ్చటివారొకరు, సోక్రటీసది వరకెన్నడును కవనము చేసినవాడుగాక, చెఱసాలలో మరణదండన విధింపబడియున్న సమయమున, కవిత్వముచెప్పుటకు కారణమేమని 'ఎవెనసు' అను నతడుశంకించుచున్నాడని తెలిపిరి.

సోక్రటీసిట్లనెను: అటులైనచో వానికీయథార్థమును తెలుపుము. (ఎవెనసు గొప్పకవిగదా!) వానితోగాని, వాని రచనలతోగాని నేనుపోటీరాగోరియటుల చేయలేదనుము. అపని సులభమైనదికాదని నే నెఱుంగుదును. నాకు గలిగిన కొన్ని స్వప్నములభావ మేమై యుండునాయని పరీక్షించుచున్నాను. ఈరీతిగా గానముచేయుమని అవినన్ను ప్రేరేపించుచున్నటుల నా యంతరాత్మకు గల్గిన స్ఫురణను అనుసరించుచున్నాను.

యథార్థమిది. నాగతజీవితావస్థ లందొకే స్వప్నము చాల సార్లు వచ్చుచుండెను. అది వేర్వేఱు రూపములుగా వచ్చుచుండెను. కాని యెల్లప్పుడును "సోక్రిటీసు ! గానమునకై ప్రయత్నించుము, గాన రచనగావింపుము"అనియే చెప్పుచుండెను. పందెములలో పరుగులెత్తువారిని ప్రేక్షకులు హెచ్చరింపుచు ప్రోత్సాహము చేయుచుండుతీరున, నాజీవితములో నేను పూనియున్న పనిలో నన్నికల హెచ్చరింపుచు ప్రోత్సహింపుచుండెనని ఇంతకుపూర్వమును తలంచుచుంటిని. నే నిదివరకు దేనినిపూని పాటుబడుచుంటినో, అట్టి గానమునే రచింపుమని ఆస్వప్నము పురికొల్పుచున్న ట్లూహకలిగినది. ఏలయన తత్వవిచారణ అత్యుత్తమగానమని నాభావము. మఱియు నాజీవితమును తత్వవిచారణయందు గడిపితిని. కాని యీ అభియోగవిచారణము తరువాత దేవుని తిరుణాళ్ళ మూలమున నా మరణ మాలస్యముకాగా, "ఒకవేళ నాస్వప్నము, సామాన్యముగానందఱు ననుకొనుగానమునేరచింపుమనినన్ను కోరుచుండెనేమొ, అటులైనయెడల నే నటులనే చేయవలయును. అవిధేయుడ కాదగదు" అని తోచినది. నేను తనువువిడిచి పోవులోపల, నాస్వప్నాదేశమున కనుసరణముగా కవిత్వరచనచేసి యంతరాత్మను తృప్తిపరచుకొనుట శ్రేయమని తలచితిని. కాబట్టి యిప్పుడు తిరుణాళ్లు జరుగుచున్న దేవతపేర నొక స్తోత్రమును మొదటగా రచించితిని. ఆపిమ్మట 'ఈసపు' కవి కట్టు కథలలో నేనెఱిగినవి, నాచేతికి సిద్ధముగా దొఱకినవి, అనగా

మొట్టమొదటగా స్ఫురించినవి తీసికొని కవనమల్లితిని. ఏల యందురా కవిగాగోరువాడు కల్పనాంశములనే యుపయోగిం చవలెనుగాని; కేవలము యథార్థమును పద్దెములలో బెట్టదగ దని నాయభిప్రాయము. నాకేమో కల్పనచేతకాదు.

మృత్యువునకు స్వాగతము.

ఎవెనసుకవికి ఈసంగతిని దెలిపి, వానిని వీడ్కొంటినని చెప్పుము. తాను బుద్ధిమంతుడేని, సాధ్యమైనంత త్వరలో నన్ననుసరించి రమ్మని చెప్పుము. నేనీదినమున వెడలిపోవలసి నట్లున్నది.దండనాధికారుల నిర్ణయమది!"

సిమియసనునతడు "సోక్రటీసూ! ఎవెనసునకు చిత్ర మగు సలహా నొసగుచున్నాడవు! నే నాయనను చాలసార్లు కలిసికొనినాడను. ఆయన విషయము నేను గ్రహించినంత మట్టుకు, నీసలహా నెంతమాత్రమును నంగీకరించువాడు కాడ నుట స్పష్టము" అనెను.

సోక్రిటీసు "ఏమిటీ! ఎవెనసు తత్వవేత్త.కావున మర ణము నిచ్ఛగించును. ఆత్మవిద్యలో పాల్గొనుట కేమాత్రమైన అర్హతగల ప్రతినరుడును అటులనే కోరును. కాని యటువంటి వాడు చేతులార హింసించుకొనడు. అది మరల దోషమట! నీవును, సిమియసును ఫైలోలాసునొద్ద నున్నవారుగదా! వానివలన ఈసంగతులను వినలేదా?" అనగా వారట్టిది దేనిని స్పష్టముగ వినలేదనిరి. అంతట సోక్రటీసిటుల చెప్పసాగెను.

"మంచిది, నేను కర్ణాకర్ణిగ విన్నదానిగూర్చి చెప్పెదను. నేను వినినదానినేని మీకు చెప్పవలదను కారణ ముండదుగదా ! చూడుడు, నే నుత్తరలోకమునకు పయనమైపోవు నీ సమయమున, నా ప్రయాణమునుగూర్చి ప్రసంగించుటయు, దాని స్వభావమునుగూర్చి నా యూహల దెల్పుటయును మించి నాకింక నర్హతర కార్యమేమి యుండగలదు! ఇప్పటి నుండి సూర్యాస్తమయమువఱకు నింతకుమంచిన మంచిపని యేముండును? మీ రుత్సాహముతో వినుడు. బహుశః మీ రేదో యొకప్పుడిట్టిది వినసే విందురు. మానవజాతిని శాసించు మతే యితర ధర్మముకంటెను, ఈధర్మము సనాతనమును, అనుల్లంఘనీయమునని నే ననుచో నెఱుగుపడుదురు కాబోలు! కొన్ని సందర్భములందు, కొందఱివిషయమునమాత్రము, జీవించియుంటకంటె మరణించుట మేలు అనలేము. మృత్యువెవరికి శ్రేయస్కరమో ఆపురుషులు సయితము తమకు దాముగ ఏమియు ప్రయోగము చేసికొనరాదు సుడీ. అన్యులగు నుపకారులకై వేచియుండవలసినదే! ఇట్లనుచో నామాటలబ్బురముగ దోచవచ్చును. దానికి కారణమును తెలిపెదను.

ఆత్మహత్య దోషమే !

శాస్త్రములు అంతరార్థ మిటులుండును. నరుడొకవిధమగు చెఱయందున్నాడు. తనకైతాను విడివడి పోరాదు; పారిపోదగదు. ఇది బహు గంభీరమైన విషయము! సులభ

ముగ మనస్సున బట్టదు. దేవతలు మన రక్షకులనుటయు, నరుల మగు మనము వారిసొత్తులలో చేరినవారమనుటయు సత్యమని నానిశ్చితాభిప్రాయమైయున్నది. సరే, నీసొత్తగు నొక జీవి, నీవుచావుమని కోరకున్నను, దనను దాను చంపుకొనఁ జూచునెడల నీకు దానిపై కోపమురాదా ? దండన కవకాశ మున్నచో నీవు దానిని దండింతువుగదా! అదేరీతిగ తన ప్రాణమును దాను తీసికొనుటకు ఏమానవునికిని నధికారములేదు. నాకు తటస్థించినటుల దేవత లేదేని యావసరము ను గల్పించు వఱకును వేచియుండవలసినదే. ఇట్లు నిర్ణయించుట అసంగతము కాదుగదా?"

అంత సీబియాసను నతడిట్లనెను; "నిజము; అది సహజముగ గాన్పించుచున్నది. అయినను తత్వవేదులు మృతిని కోరుకొందురని నీవు చెప్పుచుంటివే ? భగవంతుడు మనపోషకుడై మనము వాని సంపదయనుట సత్యమైనచో, మనమాటలు పరస్పర విరుద్ధములుగ లేవా! ప్రభువులలో నెల్ల శ్రేష్ఠతములగు దేవతలు తనను పరిపాలించుచుండగా, వారి సేవనువిడిచి విజ్ఞుడగు నరుడు పారిపోక, తృప్తుడై యుండుననుటయే సమంజసముగదా! దేవతలు తనను రక్షించు నప్పటికంటె మిన్నగా, తాను స్వతంత్రుడై జీవించు నప్పుడు, స్వయముగ రక్షించుకొనగలనని యతడుతలంపబోడు. పిచ్చివాడెవడైన అటుల తలంపవచ్చును. తనయజమానుని విడిచిపారిపోవుటే మంచిదనుకొనవచ్చును. మోహ్యుడగు యజమాను కడనుండి

తప్పించుకొనిపోవుట తగదనియు, వీఁగునంతకాలము తాను వానియొద్దనేయుండి తీరవలయుననియు గ్రహింపలేని బుద్ధిహీనుడుమాత్రము పారిపోనగును. కానివిజ్ఞానియో,తనకన్న శ్రేష్ఠుడగు నొకనికడ నెల్లకాలము నుండిపోవలయుననియే నిశ్చయముగఁ గోరుకొనును. ఇదిసత్యమగునేని "మరణమనిన, విజ్ఞాని దుఃఖించును. పామరుడు సంతసించును!" అని నీవిప్పుడు చెప్పుచున్నదానికి భిన్నముగా పర్యవసానము తేలగలదు.

ఇట్లు సిబీసు నొక్కిచెప్పువలుకుల విని సోక్రటీసు సంతసించునటులగాన్పించి, యచటివారివంక దృష్టి నిలిపి "సిబీసు సదా తర్కవిమర్శనము చేయుచుండును. ఒకరుచెప్పుదానిని వెంటనే తృప్తికరమని యొప్పుకొనడు.

ఉత్తరలోక జీవనము.

మీరారోపించు ఈనేరమునుగూర్చి, నేనొకన్యాయస్థానమందేయున్నటులదలచి, సమాధానము చెప్పుకొనవలయునని భావించుచున్నారు.సరే కానిండు. నా అభియోగవిచారణకాలమున నేను ఆ న్యాయాధిపతుల మ్రోలగావించుకొనినదానికంటె, నెక్కువజయప్రదముగా మీయెదుట ప్రతివాదము చేసికొందునుగాక. వినుఁడు. యోగ్యులును,విజ్ఞులును నేయగు ఇతర దేవతల తోడను, ఇదివరకు మరణించియున్నట్టియు ఈలోకములోనిమానవులకన్న యుత్తములగునట్టియు నరులతోడను జీవింపబోవుచుంటినని నాభావము; అటులకానియెడల, నేనునా

మరణమును గూర్చి విచారపడకపోవుట నేరమేయగును. నేను ఖండితముగా నిశ్చయమనజాలకున్నను, శ్రేష్ఠతరులగు వారల తో జీవింపబోవనుంటిననను నావిశ్వాసమును మీరుగమనింపవలసి యున్నారు. కానియిట్టి విషయములలో నేనెంతఖండితముగా నొక్కిచెప్పగలనో అంత ఖండితముగా చాల నుత్తములగు యజమానులచెంత జీవింపబోవుచుంటినని నొక్కిపలుకుచున్నా ను. కాబట్టి మరణమున్న నేనంతగా దుఃఖపడుటలేదు. ఇచ్చట మృతినొందువారికి ఇంకొక విధమగు జీవనముకలదని నాకు నిశ్చయమే. ఆజీవనము దుష్టులకుకంటె యోగ్యులగువారికి శ్రేయోదాయక మనుమాట అనుశ్రుతముగ వచ్చుచున్నదే.

విష ప్రయోగము.

ఇట్లు ప్రసంగము సాగుచుండ 'క్రీటో' యను నతడు "సోక్రటీసు! నీకు విషమునీయ నియమితుడైన మనుష్యుడు నీవు విశేషముగ మాటలాడవలదని హెచ్చరించుచున్నాడు. మాటలాడుటవలన వేడి హెచ్చునట; కాన విషము సరిగాపని చేయదట. ఉద్రేకమును పొందినవారు రెండుతడవలు మూడు తడవలుకూడ విషమును ద్రావవలసివచ్చుట కలదట." అని పలుక సోక్రటీసిట్లనెను. "వానిమాట నటుండనిమ్ము. అతని పని నతడు చూచుకొనుగాక. అవసరమైనచో రెండుసార్లు గాని మూడు సార్లుగాని నాకు విషము నిచ్చుటకు సిద్ధపడి యుండుమనుము. వానిసంగతిమీకేల?

తత్త్వవిచారమున నిజముగ జీవితమును గడపినవాడు మరణింపబోవునపుడు సంతోషించుటకు హేతువుకలదు.మరణానంతరము ఉత్తరలోకమున గొప్పలాభమునుబొందు నాశయట్టివానికుండునని నే నభిప్రాయపడుచున్నాను. అందుకు కారణమును, ఇప్పుడు విచారణకర్తలుగా కూర్చున్న మీకునచ్చునటుల వివరింపబోవుచున్నాను.వినుడు, మృతినొందుటననేమో;అమృత్యుతత్త్వమేమోఅనువిషయముయొక్కవిమర్శనమునేసత్యతత్త్వజిజ్ఞాసువు సదాచేయుచుండునని లోకమెఱుగకపోవచ్చును.సతతము మృతియే వానివిచారణాంశమై యుండగా, దానికైయే వేచియుండు నతడు, తనజీవితకాలమంతయు మృత్యువునకై నిరీక్షింపుచుండు ఆ నరుడు, అట్టిమృత్యు వాసన్నమైనప్పుడు తహతహపడుట విపరీతముగ దోపకమానదు. చూడుడు. మృతియనగా దేహమునుండి ఆత్మ విడివడుటయేయని మనము నమ్ముచున్నాము. మరణమున కర్థము దేహమునుండి విడివడి ఆత్మవేఱుగా నుండుటయు,ఆత్మనుండి విడివడి దేహము వేఱుగా నుండుటయు నగును. అంతకుమించి మరణమననేమున్నది? ఈవిషయమును చక్కగా గ్రహించుటలో సహకారికాగలదని నాకుతోచు మఱొకవిషయముకలదు. తినుట,త్రాగుట, మొదలగు ఆనందములనబడు విషయములను ఘనములుగ తత్త్వజిజ్ఞాసువులు పాటింతురని మీరు నమ్మవలదు. శారీరకములగునింక నితర విషయములను గూర్చియు నెక్కువగవారు తలపోయుదు రనుకొనకుడు. సొగసైనదుస్తులు, అలంకారములు, పాదరక్షలు

సంపాదించుకొనుటకై తత్వదర్శి యారాటపడునా? అత్యావస
రమగునంతవఱకుతప్ప వాని నతడుసరకుగొనడు ఇంతేల, వాని
విచారణ యంతయు దేహసంబంధమును విడిచియుండునని తెలి
యుడు. వీలైనంతమట్టుకాతడు దేహమునకు దూరుడై ఆత్మవి
చారణచేయుచుండును. తనకుచేతనైనంతవఱకు యితరులకన్న
తత్వవేత్తతనయాత్మను శరీరస్మరణమునుండి దూరముచేయు
చుండును. భోగవిషయములందు అభిలాషనువిడిచి వానిప్రమే
యమును తీసికొననియెడల,నరుని జీవనము వ్యర్థమని లోకులు
తలచుట నిజమే. శరీరసౌఖ్యము నుపేక్షించునతడు మరణించిన
వానితో సమానమనియే వారుభావింతురు?

శరీరము ప్రతిబంధకము.

సత్యజ్ఞానార్జనము యెటుల జరుగుచున్నదో చూతుము.
జ్ఞానముకొఱకై ప్రయత్నించునప్పుడు దేహముయొక్క సహ
వాసము నంగీకరించితిమేని అదిప్రతిబంధకముగనుండును. నిద
ర్శనముచూడుడు. ఈదృష్టి, యీశ్రవణము, ప్రజలకుసత్య
మునుగోచరింప జేయుచున్నవా? మనము దేనినిగాని నిర్దుష్టముగ
చూచుటయు, వినుటయు సంభవము కాదని కవులనేకులు వివ
రించియేయున్నారు. శరీరమునందలియీజ్ఞానేంద్రియములే దోష
రహితములుగను, నిష్కళంకములుగను లేనియెడల తక్కిన
వాని విషయముచెప్పనేల? అవియింకను అపరిపక్వములుగదా?
ఇకఆత్మసత్యమును గ్రహించునదెప్పుడు? దేహముయొక్క సహ

వాసముతో ఆత్మ దేని విచారణనుపెట్టుకొనినను దేహముదానిని పెడత్రోవకులాగునని తెలిసికొంటిమి. కావున ఆత్మకు సత్యము ప్రత్యక్షము కాగలుగుట జిజ్ఞాసపూర్వముకగ మాత్రమె సంభవమగును. మఱియు యింద్రియవ్యాపారములేవియు అనగా చూచుట, వినుట, సుఖదుఃఖముల ననుభవించుట అనునవేవియు ఆత్మకు అడ్డురానప్పుడే అదిబాగుగా విచక్షణ చేయగల్గును. శరీరమునుదూరముననుంచిసాధ్యమైనంతవఱకు దానిసాంగత్యమును, దాని ప్రమేయమును తొలగించుకొని తా నేకాంతమును అనుభవింప జాలునప్పుడే ఆత్మకుసత్యాన్వేషణము నిజముగ సాధ్యమగును. అనగాతత్వవేత్తయొక్క ఆత్మ శరీరమును నిక్కలిగా నిరసించి దానినుండిదూరముగాచని తాను ఏకాంతముగానుండ జూచునని యర్థము."

ఇంత వఱ కేకీభావ మమరినది. పిమ్మట ప్రసంగము యీక్రిందిరీతిని సాగినది.

పరిపూర్ణత.

సో|క్ర:—ఈతరువాతి విషయమున నీవేమందువు? పరిపూర్ణ ఋజుత్వమనునది ఒకటి కలదని ఒప్పుకొందువా?

సిమియసు:—ఒప్పుకొందును.

సో|క్ర:—పరిపూర్ణసౌందర్యమో? మఱియు పరిపూర్ణ శుభమో?

సిమి:—అవియు కలవని తప్పక యొప్పుకొందును.

సో|క్ర:—వానిలో దేనినైన మీకంటితో చూచితిరా ?

సిమి:—ఎంతమాత్రమును లేదు.

సో|క్ర:—ఏయింద్రియ జ్ఞానమునకుగాని పరిపూర్ణత యెన్నడైన గోచరించినదా? నిరవధికమగుపరిపూర్ణత్వమునుగూర్చి మనము మాట్లాడుచున్నాము. పరిమాణము, ఆరోగ్యము, బలము ఇంతేల? దేనియొక్కగాని మూలతత్వము అనగా దాని కేవలస్వరూపము మనకు గ్రాహ్యమగునా? ఏవిషయము యొక్కగాని పూర్ణసత్యస్వరూపమును శరీరము భావనచేయజాలదు. ఇంతకంటె ప్రతి విషయము యొక్కయు పూర్ణసత్య స్వరూపమును బుద్ధిచేత గ్రహించుటకై అత్యంత శ్రద్ధాళుడై ప్రయత్నించు నరుడు దానిస్వరూపభావనను సమీపింపగలడనుట యెక్కువ సమంజసముగ కనబడుచున్నది. నరుడు తన బుద్ధితోడమాత్రిచే విషయ విమర్శనను పూనుకొని మఱియు తన భావప్రసరణమున వినియోగపడు విచక్షణాశక్తికి అడ్డుగ దోచుకారణమున, కంటినిగాని మఱేజ్ఞానేంద్రియమునుగాని తోడుదీసికొనక విడిచిపేసినప్పుడే, సమగ్రమును విరుద్ధమునగు భావసంపదను పొందగల్గుచున్నాడు. అప్పుడతడు నిష్కళంక పూర్ణపురుషుని కేవలము తననిర్మలబుద్ధి పాటవముతోనే అనువర్తించువాడగును. చేతనైనంతవఱకు కన్నును చెవిని ఇంతేల శరీరమునంతటిని అతడు విడిచివేయవలసినదే. శరీరసంసర్గము ఆత్మకు బాధకరమై సత్యమును జ్ఞానమును పడయుటలో ప్రతిబంధకముగనుండును. సత్యపురుషునిలేక ఆత్మయొక్క జ్ఞానమలవడుట యెవ్వనికేని సాధ్యమగుచో అట్టుల శరీరత్యాగము

చేసినవానికే లభించును. ఉత్తములగు తత్వజ్ఞులు దీని నంతను గ్రహించి ఒకరినొకరు యిట్లు హెచ్చరించుకొనవలసిన వారగుదురు. వివేకమును మార్గదర్శిగాదీసికొని పరమావధిని సురక్షితముగా చేరుటకు మనకునస్నని తోవయొకటున్నటుల చూపట్టుచున్నది. మనకీ శరీరమున్నంతవఱకును, ఇటువంటిప్రతిబంధకముమనయాత్మల వెంటాడునంతకాలమును మనము గమ్యస్థానమును చేరజాలము. ఏలన తనపోషణనిమిత్తమైయీశరీరము మనకాలమును నిరంతరముహరించుచున్నది. ఇంతేగాక యీశరీరమునకురోగము తటస్థించునేని అవియుసత్యతత్వాన్వేషణముసమనకడ్డము వచ్చును. ఎన్నియో కామములతోడను, కోరికలతోడను, దిగుళ్లతోడను నానావిధములగు భ్రాంతులతోడను మితిలేనిపామరత్వముతోడను యీశరీరము మనను నింపివేయుచున్నది. శరీరముప్రతిబంధకముగానుండుటచేతనరునకు భావనయేసాగదను ఆర్యవచనము కలదు. శరీరమును దాని కోరికలునుయెన్నియో యుద్ధములకును, యెన్నియో విభేదములకును, మఱియు నెన్నియో కీచులాటలకును మూలములగుచు నుండును. ధనార్జనమె పోరాటములకన్నిటికిని మూలకారణమగుచున్నది. ఈశరీరావసరముల దీర్చవలసిన దానిసలమై జీవించుటచేత ధనార్జనము చేయక తప్పుటలేదు. కాబట్టి యిన్ని హేతువులచేతమనకు తత్వవిచార ణావకాశమే లేకుండబోవుచున్నది. తుదకెట్టులో కొంచెము సేపు శరీరస్మర

ణను తప్పించుకొని యేదేని విషయమును పరిశీలనముచేయ పూనుకొంటిమా, మన విచారణయందలి ప్రత్యంశమునను దాని సంగతియే మనకెదురైవచ్చుచు, సత్యము గోచరింపకుండ చీకాకుపఱచును; మఱియు బాధలను కల్పించును; దిగుళ్ళను పుట్టించును. దానిమూలమున మనము తత్వదర్శనమును చేయజాలకున్నాము. మనకు నిష్కళంకమైన జ్ఞానము కావలయునన్నచో శరీరమునుండి విడుదలను పొందకతీరదు. ఆత్మ తనకు దానై నిలుచునప్పుడే విషయముల సత్యస్వరూపము గోచరము కాగలుగును. దీనినిబట్టిజూడ మన మభిలషించు జ్ఞానమును మరణాంతరము పొందగలుగుదుమని తోచుచున్నది. అట్టిజ్ఞానముకొఱకై మనము తీవ్రముగ వాంఛించుచున్నా మందుము గదా! దీనినిబట్టి బ్రతికియుండగా ఆ జ్ఞానము లభింపజాలనట్లు తోచుచున్నది. శరీరముండగా మనకు నిర్దుష్ట జ్ఞానము లభ్యముకానియెడల, క్రింది రెండు విషయములలో నొకటి సత్యము కావలసివచ్చును. 1 మనమాజ్ఞానమును పొందనేలేకపోవలయును. 2 లేదా మరణానంతరము మాత్రమే మన మాజ్ఞానమును పొందవలసియుండును. ఏలయన అప్పుడేగదా శరీరమునుండి వేఱై ఆత్మ యేకాంతముగా నుండజాలును? అంతవఱకును వీలుండదుగదా! ఇక మనము బ్రతికియుండగను సయితము శరీరముతోడి సంబంధమును సహవాసమును అత్యంతావసరమగు నంతవఱకు మించి పెట్టుకొనక దేహస్వభావముచేత కళంకితులముగాక మెలగు నెడల మనము జ్ఞానమునకు సమీ

పముగా పోవచ్చును. భగవంతుడు శరీరమునుండి మనలను విడి పించు సంతవఱకును దానిచేత మలినులము కాకుండమాత్రము జీవింపవలయును. ఆటుల నిర్మలురమైయుండి శరీర దోషములకు లోబడక జీవించితిమేని, మనవలెనే పరిశుద్ధులగువారి సహవా సముచేయుచు పరమపవిత్ర విషయములను గ్రహించుచుండ గల్గుదుమని నాకు తోచుచున్నది. అపవిత్రులు పవిత్రమగు తత్వ జ్ఞానమునుపొంద నర్హులు కారుగదా? సత్యజ్ఞానాన్వేషణపరుల ప్రసంగములును, విచారణలును యీరీతిగ నడుచునని నాయభి ప్రాయము. ఇది నిజమే యైనయెడల నేను పోనున్న స్థలమును చేరినప్పుడు మాత్రమే నాకు సత్యజ్ఞానము లభింపగలదు. ఎక్కడనైన నవకాశ మున్నదని విశ్వసింతుమేని ఆ స్థలము ననే, మనము చిరకాలమునుండి దేనికై వెదకులాడు చుం టిమో అట్టి సత్య తత్వజ్ఞానము లభ్యమగునని నా యభిప్రా యము. కాబట్టి నా కీనాడు నిర్ణయింపబడిన మరణయాత్రను అత్యానందముతో చేయుదునుగాక! ఎవని మనస్సు సంసిద్ధమై పవిత్రమై యుండునో అటువంటి మానవుడు నావలెనే చేయ నగును. పవిత్రులగుటనగా, సాధ్యమైనంతమట్టుకు శరీరము నుండి ఆత్మవేఱై, ఆయాత్మ తను తానుగానుండి, సర్వవిధముల శరీరమునకు దూరమై, యిహపరములం దవకాశ మున్నంత వఱకు శరీర బంధమునకు బానిసకాకుండ యేకాంతవాసము చేయు సాధనను సాగించుటే యని మన మిదివఱకే గమ నించి యున్నాము.

మరణము హితకరము.

మరణమనగా శరీరమునుండి ఆత్మ విడివడి స్వతంత్రతను పొందుటేగదా! నిజముగా తత్త్వవేత్త యగు నతడు తనయాత్మకు స్వతంత్రమును గూర్చుటకై నిరంతరము వాంఛించువాడగుటచేత ఏకాంతవాసిగ నుండఁగోరును. మఱియు వాని విద్యాభ్యాసమంతయు, శరీరమునుండి ఆత్మను వేఱుపఱచి దాని బంధనమునుండి ఆత్మకు విమోచనము కూర్చుకొఱకే యగును. అట్టివాఁడు తనకు సాధ్యమైనంతవఱకు మృత్యుదశకు సమీపముగా నిరంతరము జీవింప నభ్యాసము చేయుచుండును. అట్టి మృత్యువాసన్నమైనప్పుడు అతఁడు మొఱలిడుట విపరీతముగ గాన్పించును. నిజముగు తత్త్వపరాయణుని చదువులెల్ల మృతికొఱకే! నరులలో నెల్ల అట్టివానికి మృత్యుభీతి అత్యల్పము. అతఁడు మృత్యువును జయించి దాని సహచరుడై మనుచు, ప్రతి యంశమునను శరీరసహవాసమునకు అతఁడు విముఖుడుగ నుండును. తనయాత్మ కేకాంతస్థితిని గూర్చుకొనుటకు అతఁడు వాంఛించుచుండును. తాను దేనికొఱకై యావజ్జీవము పరితపించెనో అట్టి జ్ఞానమును తాను పొందగలట్టియు, ప్రతిబంధకముగా నెంచిన శరీరము నుండి విడివడి మనగలట్టియు స్థలమునకు బోవుట పొసగినప్పుడు, ఆనందించుటకు మారుగా తన కోరిక ఫలించునప్పుడు భీతిలి మొఱలిడుట యెంతయు అవివేకమగును కాదా! నరుని ప్రేమకు లక్ష్యమగు భార్యయో,

బిడ్డరో పోయిన సందర్భములందు అట్టివారిని చూడగలమనియు వారి సహవాసమున నుండగలమనియు ఆశపెట్టుకొని అనేకులు ఉత్సాహముతో పరలోకమునకేగుటయు కలదు! ఇట్లుండ దివ్యజ్ఞానముకొఱకై నిజముగా పరితపించునతడు, మఱియు అజ్ఞానము పరలోకమున మాత్రమే లభించుననియు మఱెక్కడను లభింపబోదనియు, దృఢముగనమ్మునతడు మృత్యువనిన విషాదము పొందునా? ఏమానవుడైనను మరణ మాసన్నమైనప్పుడు దుఃఖించునెడల అతడు జ్ఞానప్రియుడు కాడనియు దేహప్రియుడనియు స్పష్టముగనమ్మెదము. బహుశః అతడు ధనమునో కీర్తినో లేక యారెండింటినో ప్రేమించువాడునై యుండవలయును.

ధీ ర త్వ ము .

ధీరత్వము తత్త్వజ్ఞుని విశిష్టలక్షణముసుమా! సంయమనము అనగా వ్యసనముల నిరసించునట్టియు ఇంద్రియముల నిర్జించునట్టియు మఱియు వానిని వశమున నుంచుకొనునట్టియు సాధనము. ఇయ్యది శరీరమసిన నుపేక్షించి తత్త్వవిచారమున కాలముగడుపు వారియందే కాన్పించును. ఇందుకు ధీరత్వము అత్యవసరము. ఇతరులందు పొడసూపు ధీరతయు సంయమనమును కేవలము మిథ్యారూపములు! విపరీతలక్షణములు ననవలయును. ఎట్లో వివరింతును. తత్త్వపరాయణులు కాని వారెల్లరును నరునిపైబడు ననర్థములలో

మరణ మొకటని భావింతురు. మృతియనచాలభీతిల్లుదురు. ఒక వేళ అట్టి వారిలో ధీరులుగ చూపట్టి కొందఱు మృత్యువు నకు వెనుదీయరేని, వా రంతకుమించిన అనర్థములగూర్చి బెదరిపోయి విధిలేక మృత్యువున కొండంబడువారే! కాబట్టి తత్వవేత్తలుతప్ప తదితరులు భీతివలన ధైర్యము వహింతు రనవలయును. వారియందు ప్రధానముగా నుండునది భయము ఆ భయము వలననే వారు ధీరులుగ గాన్పించుట విపరీతలక్షణమే కదా! మరియు వారిలో మంచి శీలముగలవారు చూపట్టినచో వారిస్థితియు ఇట్టి విపరీతదశయే యనవలయును. ఒక్కొకరీతి లోలతకు లోబడి పోయినవారు నిగ్రహమును పూనుచుందురు. వారిది నిజమగు సంయమనము గాదు; కృత్రిమపు నిగ్రహమనదగును. వారు ఏవేవో భోగముల కాశపడుదురు. ఆ భోగ వాంఛలకు దాసులై వానికి భంగము కలుగునెడు భీతివలననే తదితర భోగముల యెడ నిగ్రహము వహించినటుల చూపట్టుదురు. కావున వారు కొన్ని భోగములకు దాసులైన కారణముననే తదితర భోగములను త్యాగము చేయుచున్నారు. కావున భోగలాలసవలన కలిగిన సంయమనము అసత్యమును, విపరీతమును అనవలయును. యోగ్యమగు శీలము ఇటువంటి వినిమయమునకు అనగా ఒకదానికొఱకు మఱొక దానినిమార్చుకొను పద్ధతికి లోబడునదికాదు సుడీ. ఒక భోగముకొఱకు వేఱొక భోగమును, ఒక బాధకొఱకు యింకొక బాధను,

ఒకభీతికై మఱొక భీతిని, గొప్పదాని కొఱకు కొద్దిదానిని డబ్బులనువలె మార్చుకొనుటకు వీలగునదికాదు. ఇటువంటి విషయముల నన్నింటిని పూర్తిగ వెలగొనుటకు సమర్థమగు శ్రేష్ఠమైన నాణెము ఒకటి కలదు. అదియే జ్ఞానము. ఈజ్ఞానము కొఱకుగాని లేక ఈ జ్ఞానము నొసగిగాని వినిమయము చేయబడిన ధైర్యము,ధర్మముఅనునవియేమాననీయములు. ఒక మాటలో చెప్పెదను. నిజమగుశీలము జ్ఞానమునకు దూరమై యుండజాలదు. సుఖము, భయము అట్టి మఱే యితర విషయముల ప్రసక్తియు దానికిలేదు. ఒండొంటితో వినిమయముఁబొందు దుఃఖములతోడను, సుఖములతోడను సంబంధము కలిగి జ్ఞానమునకెడమైన శీలము సచ్ఛీలముయొక్క చ్ఛాయామాత్రమనియు, అందు స్వతంత్రతగాని, నిర్దుష్టతగాని, సత్యత్వముగాని శూన్యములనియు నాయభిప్రాయము. తథ్యమగుశీలమనగా నీచవిషయములనుండి నరుని ఉద్ధరించు పవిత్రకర్మవంటిది. సంయమనము, ధర్మము, ధీరత, జ్ఞానము సయితము శౌచకర్మలే. నిగూఢములగు బోధలొనరించిన మన పెద్దలు యేదొఘనతరోద్దేశముతో శాసనముల రచించి యుందురు. హృదయ సంస్కారమును పొందక భక్తియులేక స్వర్గారోహణముచేయ నెంచువారు కర్మపంకిలమున జిక్కువడియుందురనియు పవిత్రులై సంస్కారశీలురగు వారు దైవ సాన్నిధ్యమును పొందుదురనియు నీతికథఃరూపమున మన పెద్దలు మనకు సదా బోధించుచునేయున్నారు. తీర్థవాహు

లు చాలగానుందురు. కాని వారిలో సంస్కారపరులు స్వల్ప
ముగనుందురని కడు నిగూఢముగ మన దివ్యగాథలందు చెప్పి
యున్నారు. ఈ తుది వారు తత్వాన్వేషణ పరాయణులని నా
నమ్మకము. నేనటువంటివారిలో ఒకడనగుటకొఱకు నా యావ
జ్జీవమును గట్టి ప్రయత్నమును చేసియున్నాను. శక్తివంచన
లేకుండ నేనటులచేసితిని. నేను సరియైన త్రోవనే నడిచినది
నాయత్నము ఫలించినది లేనిది కొలది సేపటిలో, నేను పర
లోకమును జేరునప్పుడు ఈశ్వరేచ్ఛయున్నచో తెలిసికొనగలు
గుదును. మిమ్మును ఇచ్చటి అధికారులను విడిచి చనుటలో
విచారముగాని, కోపముగాని కలుగు కారణము నాకులేదని
చూపుటకే నాయీసమాధానమంతయును! చాలమందినమ్మక
పోవచ్చును. ఉత్తరలోకమునందు యీలోకమునందు వలెనె
ఉత్తములగు నధికారులును స్నేహితులును నాకు లభింప గల
రని నా విశ్వాసము. నాపైని అభియోగమును విచారించిన
న్యాయాధికారుల యెదుటకంటె మీయెదుట ప్రతివాదము
సలుపుకొనుటలో నే నెక్కువ విజయము గాంచినయెడల నా
కదియె చాలును."

ఈ పలుకుల నాలకించిన సిబీసిట్లనెను;– "సోక్రటీసు!
చాలవఱకు నీవు చెప్పినదంతయు నొప్పిదమే యగునని నాకు
తోచుచున్నది. అయినను ఆత్మనుగూర్చి నీవు చెప్పుదాని
యెడల ప్రజల కంతగా విశ్వాసములేదు. శరీరమును విడిచిన
పిమ్మట ఆత్మ యెచ్చటనో నుండబోదనియు మృత్యువు ఘటి

ల్లిన దినమునందే విచ్ఛిన్నమైనశించు ననియు వారి భయము. అది శరీరమునుండి విడివడి వెడలిన తత్క్షణమునందే ఊపిరివలె నో లేక పొగవలెనో విచ్ఛిపోయి నాశమగుననియు, ఆపిమ్మట దానికి ఉనికియే యుండజాలదనియు వారు తలంతురు. నీవింతకు మునుపు పేర్కొనుచుండిన యనర్థములనుండి తప్పించుకొని యెక్కడనైన నెక్కుచెదరక నిలుచుటకు వసతిగలదేని నీవు చెప్పినది సత్యమే యని యాశపడుట కవకాశమున్నది. కాని మరణానంతరము ఆత్మ నిలిచియుండు ననియు దాని కేదేని సమర్థతగాని, విజ్ఞానముగాని యుండుననియు ఆశను గొలుప జాలు ఉత్సాహమును, నిబ్బరమును అల్పముగ నుండినను చాలదు."

ఆత్మ అవిచ్ఛిన్నము.

సోక్రటీసిట్లు సమాధానము చెప్పెను. "ఇప్పుడు నేను చెప్పు మాటల విను వారెవ్వరును, ఒకవేళ హాస్య ప్రబంధ కారులైననుగూడ, నేను అప్రస్తుత విషయములను గురించి వ్యర్థప్రలాపముల చేయుచుంటినని బోరని నాతలంపు. మీకిష్టమైనచో యీసమస్యనుగూర్చి సూక్ష్మతర పరిశీలనము చేయుదము.

మరణానంతరము నరులయాత్మలు ఉత్తరలోకమున నుండునా నుండవాయనుటను పరిశీలింతము. అవి యీలోకమును విడిచిన యనంతరము కొంతకాల ముత్తరలోక

మున వసించుననియు తిరిగివచ్చి యిక్కడ చచ్చినవారి స్థానమున జన్మించుననియు ప్రాచీన కాలమునుండి ఒకవిశ్వాసము కలదనుటను మఱువకుందుముగాక. పూర్వము చచ్చినవారిలో నుండియే యిప్పుడు బ్రతికియున్నవారు జననముగాంచుట సత్యమయ్యెనేని మనయాత్మలు పరలోకమున కొంతకాల ముండవలసినవే యగును. లేనిచో అవి తిరిగి జన్మింపజాలవు. చచ్చినవారి నుండియే బ్రతికి యున్నవారు పుట్టుదురని మనము నిజముగా ఋజువుచేయజాలుదుమేని ఆత్మలుత్తరలోకమునందు వసించునని ఋజువు చేసినట్లు యగును. అటుల ఋజువుచేయజాలమా నేనొక శ్రేష్ఠతరసమాధానమునకై వెదుకవలసియుండును.

మానవులకు సంబంధించినంతవఱకే గాక పశువులు పక్షులు, వృక్షములు యింతేల పుట్టుక గాంచు సమస్త వస్తువులకును యీ సమస్య ననువర్తింపజేసి విచారించుటే దీని పరిష్కారమునకు అత్యంత సులభమార్గము. ద్వంద్వభావమున కవకాశ మిచ్చు ప్రతిదియు దానికి వ్యతిరేకమగు ప్రతిరూపమునుండియే పుట్టుననుట సామాన్యధర్మమే. ద్వంద్వము లనగా నా భావమిది. ఘనము, క్షుద్రము, ధర్మము, అధర్మము మొదలగునవి వేలకొలంది సూచింపవచ్చును. ఇక ద్వంద్వభావమున కవకాశమిచ్చునవెల్ల తనకు వ్యతిరేకమగు దానినుండియే పుట్టవలసియుండునేమో విచారించుదము. ఉదాహరణ చూడుము, ఒకటి పెరిగినదనిన

యెడల అది తక్కువగా నుండిగదా పెరుగ గలదు. ఒక వస్తువు తెరిగిన యెడల అది మొదట హెచ్చుగానుండి తదనంతరము తరుగవలసి యుండును. బలహీనమగునది బలతరమగు దానినుండియు; వేగముగలది మందమగు దాని నుండియునే గదా కలుగును? ఉత్కృష్టమైన దానినుండి నికృష్టమైనదిపుట్టును. ధర్మమైన దానినుండి అధర్మమైనది పుట్టును. సమస్తమును యీ తీరున వ్యతిరేక రూపములనుండి కలుగుచుండును. ఇట్టి ద్వంద్వ రూపములలో ప్రతి జంటలోని రెంటిమధ్యను ద్వివిధ జన్మలు కలుగుచున్నవి. ఒకటి తనకు వ్యతిరేకమా ప్రతిరూపమునుండి పుట్టును. మఱల నిది మొదటి రకపు దానికి జనకమగును.

హెచ్చుతగ్గులగు వానిలో పెరుగుట తరుగుటలు రెంటుండును. మరియు వియోగము, సంయోగము, శీతలము, ఉష్ణము అను జంటలు గలవు. మనము సదా వ్యాగ్రూపము నవ్యక్తము జేయజాలకున్నను వ్యతిరేకరూపములు ఒండొంటి నుండి పుట్టుట సహజసార్వజనిక ధర్మముగ కాన్పించుచున్నది. నిద్రకు జాగరము వ్యతిరేక రూపమగునటుల జీవమునకు మరణమను వ్యతిరేక రూపము కలదు. జీవమరణములు పరస్పర వ్యతిరేక రూపములై ఒండొంటి నుండి పుట్టుచున్నవి. వాని నడుమ రెండు తెగల జననము లుండును. నిద్రనుండి జాగరము పుట్టుచున్నది; మఱల జాగరమునుండి నిద్రపుట్టుచున్నది. ఇటులనే సజీవముల నుండి మృతములు, మృతములనుండి సజీ

వములు పుట్టునవలయును. కావున చేతనములగు జంతువులును, సజీవులగు నరులు సైతము మృతులైన వారి నుండియే కలుగుచున్నారు. దీని నొప్పుకొనినచో మన ఆత్మలు పరలోకమునుండి యుండెనని ఒప్పుకొనవలసివచ్చును. ఇట్టి రెండు విధములగు పుట్టుకలలోను ఒకటి ధృవము. మృత్యువు ధృవమని తోచుచున్నది. ఇది ప్రత్యక్షము. ఇప్పుడు దీనికి వ్యతిరేకముగనుండు సంఘటనను నిర్ణయింపవలయును. లేనియెడల ప్రకృతి ధర్మ మిక్కడ భగ్నమగుచున్న దనవలయును. మృతి నొందుటకు వ్యతిరేకక్రియ నొకదానిని నిర్ణయింపవలసి యున్నచో అది యేమై యుండగలదు? పునఃజన్మమెత్తుటేగదా. తిరిగి సజీవులగుటయను సంఘటనమే యుండెనేని మృతులనుండి సజీవులు పుట్టుట ఒప్పుకొనక తీరదు. అనగా బ్రతికియున్న వారిలోనుండి మృతులు కలుగునటులనే మృతులనుండి సజీవులు పుట్టుదురని అంగీకరింపవలయును. అప్పుడు అట్టి మృతుల యాత్మలు వెంటనుండి మరల వచ్చి జననముగాంచునో అటువంటి స్థలమున వాసము చేసి యుండుననుట రుజువైనట్లగదా.

మనము తేల్చిన పర్యవసానము అసమంజసము కాదని నా తలంపు. 1. వ్యతిరేకరూపములు ఒండొంటి ననుసరించి వర్తింపని యెడలను; 2. అవి ఒండొంటినుండి పుట్టుచు చక్రాకృతిని తిరుగునవి కానియెడలను; 3. ద్వంద్వములలో నొకటి సజాతి రూపమునుండియే పుట్టుచు, జననమనునది ఓకే దిశగా

సరళ రేఖపై నడుచునెడలను 4. దేని జననమును వెనుకకు గాని, దాని ప్రతిరూపము దిశకుగాని తిరుగనియెడలను, సర్వ పదార్థములును తుట్టతుదకు ఒకే యాకృతిని పొంది ఒకే దశకు రావలసియుండును. అప్పుడు జననమను నదియే ఆగి పోవును. కొంచెము వివరముగా చెప్పెదను.

ద్వంద్వక్రియలలో నొకటి యగు "నిద్రించుట"కు దాని నుండి పూర్వము పుట్టియుండవలసిన "మేల్కొనుట" అను క్రియతో నెట్టి సంబంధము లేనియెడల ప్రపంచములోని జీవు లన్నియు ఎప్పుడో ఒకప్పుడు నిద్రపోయి తిరిగి మేల్కొంచు టనునదియే లేక పోవును. అది మహా ప్రళయదశ. ఇట్లే ప్రాణము గలవన్నియు మరణించి తిరిగి జన్మము గాంచక నిలిచిపోవునెడల తుద కన్నియు మృతములగుస్థితి సంఘటిల్లును, ఒక్కటియును చేతనమన గలదియే యుండదు. ఈ జీవరాసు లన్నియు మృతములనుండి పుట్టినవి కానియెడలను, మృత్యేతరాధారములనుండి పుట్టి తుదకు మృతినొందు నెడలను ఎన్నడో సర్వమును మృత్యువున కాహుతియై పోవలసి వచ్చును. మనము తేల్చిన పర్యవసానము పొరపాటు గాకుండ మరల చక్కగ విచారించుదము:— చచ్చినవారు తిరిగి పుట్టుదురు. ఇప్పుడు సజీవులైయున్నవారు మరణించినవారి నుండియే పుట్టిరి. మరణించు వారి యాత్మలు నశింపక నిలిచియుండి తీరవలయును. ఉత్తముల యాత్మల కా స్థితి ఆనంద కరముగను, దుష్టుల యాత్మల కది దుఃఖకరముగనుఉండును."

అప్పుడు సీబీసు అను నతడు సోక్రటీసును జూచి యిట్లనెను; "నీవు పదేపదే తెలుపు సిద్ధాంత మొకటి కలదు, మన జ్ఞానార్జన మంతయు మఱచిన దానిని పునఃస్మృతికి దెచ్చుకొనుటయే యందువు. అది సత్యమగునేని మన మిప్పుడు పునఃస్మృతికి దెచ్చుకొనుదానిని పూర్వమెన్నడో యెఱింగియుండవలయును. అట్లగుచో మనయాత్మలు యీ నరరూపముల దాల్చుటకు పూర్వమును ఎక్కడనో యుండి యుండనియెడల వానికి పూర్వజ్ఞాన ముండుటే అసంభవ మగును. ఆత్మలు నిత్యములనుటకు ఇదొక హేతువగు చున్నది."

అపుడు సిమియాసు సీబీసున కడ్డమువచ్చి అట్లను టకుగల నిదర్శనములను కోరెను. అంత సోక్రటీసిట్టుల వివ రింపసాగెను.

పునఃస్మృతియే జ్ఞానోదయము.

దేనినైనను మనము జ్ఞప్తికి దెచ్చుకొన్న యెడల పూర్వ మెన్నడో మనము దాని నెఱిగియుండవలయుననుట నొప్పుకొని తీరవలయును. చూడుడు. ఒక డొకవిషయమును చూచి నాడు; లేక విన్నాడు లేక మఱే ఇంద్రియముతోడనో గ్రహించినాడు. అప్పు డతని కావిషయము తెలియవచ్చుటే కాక ఆ జ్ఞానమునకు భిన్నముగానుండు వేఱొక విషయ

మునొక్క * సంస్కారముగూడ వాని మనస్సున స్ఫురింప వచ్చును. ఈ సందర్భమున వాని మనస్సులో అదివఱకే సంస్కారమును గలిగించియున్న విషయము వానికి పునఃస్మృతికి వచ్చినదనుట సహజసమేగదా !

ఇంకను విశదము చేసెదను. ఒకడు తన స్నేహితుని పీఁటనో ఉత్తరీయమునో లేక అత డుపయోగించుకొను వేఱొక వస్తువునో చూచు ననుకొనుము.ఆపీఁటను అతడు గుర్తుపట్టును. అప్పుడు వానిమనస్సులో ఆ పీఁటకు యజమానియగు వాని స్నేహితుని రూపుకూడ స్ఫురించును. దీనిని పునఃస్మృతి అందుము. ఒకడు సీబియసును చూచునప్పుడెల్ల సిమియసును స్మరించును. ఇటువంటి నిదర్శనములను ఎన్నిటినేని చెప్పవచ్చును.

మఱియు అనేక దినముల క్రిందటజూచి యుపేక్షచే మఱచిపోయిన వస్తువులగూర్చి యిటువంటి జ్ఞప్తియే కలిగిన యెడల అదియు పునఃస్మృతియే యగును. ఒక గుఱ్ఱముయొక్కయో, పీఁటయొక్కయో బొమ్మనుజూచి మన మొక

* సంస్కారములేక వాసన అనగా పూర్వమొకప్పుడు అనుభవించిన విషయమువలన మనస్సుపైన నాటుకొనినగుర్తు. అనుభవములు స్వస్వరూపములతో మనస్సున నిలిచియుండకున్నను వాని ఫలితార్థములు మనస్సున ముద్రితములై నిలిచియుండును. ఒకడు నిన్ను తిట్టును. కొంతకాలమున కాతిట్లు, తిట్టిన సందర్భము మఱపునకు వచ్చును. కాని వానిపైని గలిగిన క్రోధము, ద్వేషము నీమనస్సున నిలిచి యుండును. వీనినే పూర్వసంస్కారములు, పూర్వవాసనలు అనియు పేర్కొందురు.

మనుష్యుని జ్ఞప్తికి దెచ్చుకొనవచ్చును. ఒకని రూపసట మునుజూచి మఱొకని స్మరణకు దెచ్చుకొనవచ్చును. ఇట్లు సజాతీయములగు వస్తువులవలనను సజాతీయములు కాని వస్తువుల వలననుకూడ పునఃస్మృతి కలుగగలదు. పోలిక గలవస్తువులను సజాతీయములందురు; వాని మూలమున పునః స్మృతికలిగిన సందర్భమునను సయితము అటుల స్మృతికి వచ్చిన దానికిని ఇప్పుడు ప్రత్యక్షముగ చూచుచున్న దానికిని పోలికలలో వ్యత్యాసములను కనిపెట్టవలయునను సంకల్పముకూడ పుట్టవచ్చును. జాగ్రత్తగ విచారించి యీ చెప్పబోవు విషయము సత్యమో కాదో నిర్ణయించుడు.

సమత్వమనునది యొకటి కలదని మనకు నమ్మకము కలదా? సమత్వమనగా కొయ్యముక్కలందును రాతిముక్కలందును చూపట్టు సమానత్వముకాదు. సమానమను ధర్మమునుగూర్చిన భావనను సమత్వమనుచున్నాము. అటువంటి ధర్మముకల దందుమా లేదందుమా?"

ఆచట నున్నవారందఱును అట్టిధర్మ మొకటి కలదని ప్రత్యుత్తరమిచ్చిరి. సోక్రటీసు మఱల ప్రసంగమును సాగించెను.

"ఆ జ్ఞానము మనల కెటుల గలుగుచున్నది? మన మింతకు పూర్వము చెప్పుకొనుచున్నరీతిని సమానములగు కొయ్యముక్కలను, రాతిముక్కలను మఱిట్టివానిని వేనినో చూచుట వలననేకదా? వానిని చూచుటవలన స్థూలము

గానుండువానికి భిన్నముగానుండు ఒకధర్మమునుగూర్చిన భావమును మనకు కలుగుచున్నది. మనము సమానములను కొయ్యముక్కలను రాతిముక్కలను ఏమాత్రమును మారక స్వస్వరూపములతో నున్ననూగూడ ఒకప్పుడవి సమానములుగను, మఱొకప్పుడు భిన్నములుగను కాన్పించుట గల్గును. సంపూర్ణముగ సమములగు వస్తువు లెన్నడైన అసమానములుగ అనగా భిన్నములుగ కాన్పింపజాలవు. వానియందలి సమత్వధర్మము అసమమై, విషమమై తోపజాలదు. కావున సమానములగు వస్తువులన్నను, సమత్వమన్నను వేఱని తెలియగలము. అయినను గూడ సమత్వధర్మమునకు భిన్నములుగానుండు ఈ సమములగు వస్తువుల యాధారమువలననే ఆ సమత్వధర్మమును మనము భావన చేయుటయు, సమత్వ ధర్మమనగా నేదియో తెలిసికొనుటయు సంభవించుచున్నది.

ఒక వస్తువుయొక్క దర్శనము వేఱొకవస్తువును గూర్చినస్మృతిని నీమనస్సునకు తెచ్చినచో ఆరెండువస్తువులును సమములైనను కాకున్ననుకూడ పునఃస్మృతి యనునది సంఘటిల్లుచున్నది. ఈవిధానములో మనము చెప్పుకొనుచుండిన సమానములగు కొయ్యముక్కలుగాని, రాతిముక్కలుగాని, మఱిట్టివేవిగాని మనకు ప్రతిబంధకము లగుచున్నవా? అగుట లేదా? అవి కేవలసమత్వ ధర్మ మంతగా సమభావమును

తోపజేయుచున్నవా? లేక సమత్వధర్మముచే స్ఫురించు సమతకు కొఱవడి కాన్పింపవచ్చునా? విచారింపుడు."

ఇట్లు సోక్రిటీసు ప్రశ్నింప నిస్సంశయముగ అవి చాల విధముల కొఱతలు గలవిగా నుండునని సిమియాసు జవాబు చెప్పెను. మఱల సోక్రటీసిట్లు పలుక దొడగెను: "ఇంతవఱకు మనభావము లేకీభవించి యున్నవిగదా; ఒక వస్తువునుచూచి ఒక డీవిధముగ తలంచును: ఈ వస్తు విం కొకదానిని పోలియున్నది. కాని దానితో తావలివేసి పరీక్షించినయెడల దీనిపోలికయందు చాల కొఱతలు కాన్పించును." సరే, ఆతడిప్పుడు చూచువస్తును దేనితో పోల్చి అట్లు తీర్మానించుచున్నాడో అట్టి వస్తువును పూర్వ మొకప్పుడు అతడు చూచియుండక తప్పదు. మనము సమానములగు వస్తువులను చూచి వానియందు సమత్వము చూపట్టుచున్నను అవి కొంతకొంత న్యూనాధిక్యలతో ఉన్నవని నిశ్చయింపవచ్చును. అట్లు చేయుటకు పూర్వము కేవల సమత్వధర్మమును గూర్చినజ్ఞానము మన కుండి తీరవలయును. మఱియు చూచుటచేతనో, తాకుటచేతనో, మఱే యింద్రియానుభవముచేతనో తప్ప పూర్వముగాని యిప్పుడుగాని కేవలసమత్వము గ్రహించుట సంభవమును కాజాలదు. ఏ దెట్లున్నను మన యింద్రియానుభవములకు వచ్చు విషయములన్నియు సమత్వమును సంపూర్ణముగ వహింపబూని కించిత్తు భేదములు గలవగుచుండుటను మనము తెలిసికొను

టకు యింద్రియములేగదా యధారము. మనము చూచుటకుగాని, వినుటకుగాని మఱేయింద్రియానుభవమునైనను పొందుటకు గాని ప్రారంభించుటకు మునుపే, కేవలమును సత్యమునగు సమత్వముంగూర్చిన జ్ఞానము మనకుండియే తీరవలయును. అట్లుకాదేని సజాతీయములగు యింద్రియానుభవ విషయములను సమత్వ ధర్మముతో పరీక్షించి అవి ఆ సమత్వధర్మము వహించుటకే సర్వవిధముల ప్రయత్నించుచును స్వల్పభేదము గలవగుచున్నవని మనము గ్రహించుటకే అవకాశములేదు.

జన్మకుపూర్వమే జ్ఞానముండును.

మనము పుట్టినప్పుడే చూచుటకు, వినుటకు మఱియు నితర యింద్రియముల వినియోగించుటకు శక్తి గలిగి యుంటున్నాము. కేవలసమత్వధర్మము యొక్క జ్ఞానమును మన యీ యింద్రియములకంటె ముందుగనే పొందియుండ వలయును. కావున పుట్టుటకు పూర్వమే సమత్వమును గుర్తించు జ్ఞానమును మనము పొందియుండవలయును. అట్టి జ్ఞానముతో పుట్టితిమేని, సమానవిషయములనే గాక వాని న్యూనాధిక్యతలను మఱియు నటువంటి వ్యత్యాసములను సర్వమును మనము పుట్టుటకు పూర్వమును పుట్టిన క్షణమునను తెలిసికొన జాలియున్నామని ఒప్పుకొనవలయును. మన ప్రస్తుతపరిశోధనము సమత్వమునుగూర్చియే కాదు. కేవలశుభము, కేవల

సౌందర్యము, కేవల న్యాయము, కేవలపవిత్రత మున్నగు విష యములన్నింటికిని సంబంధము గలిగియున్నది. మఱియు మన సంభాషణలోని యథార్థములని పేర్కొన దగిన సర్వమున కును సంబంధించి యున్నది. కావున సత్యత్వముగల సర్వవిష యములయొక్క జ్ఞానమును పుట్టుటకు పూర్వమే మనము కలిగియుండి తీరవలయును. అటువంటి జ్ఞానమును కలిగియుండి యు ప్రతిపర్యాయమును మనము మఱచి పోవుచున్నాము. అట్లుగాక మనమా జ్ఞానముతోడనే పుట్టుచూ యావజ్జీవము దానిని నిలువుకొనియే యుందుము. ఎందువలననగా తెలి యుట అని నప్పుడు జ్ఞానమునుపొంది దానిని నిలువుకొనుటయే గాని దానిని కోల్పోవుటగాదు. మఱచుటని నప్పుడు జ్ఞానమును కోల్పోవుటే యగుచున్నది. పుట్టుటకు పూర్వము పొందియున్న జ్ఞానమును పుట్టు సమయమున పోగొట్టుకొని ఆపిమ్మట మన యింద్రియములను విషయముల మీద ప్రయోగించుటచేత అది వఱకే యుండియున్న జ్ఞానమును తిరిగి పొందుచున్నాము. ఇప్పుడు విద్య గఱచుట యనగా పూర్వమే మనదైయున్న జ్ఞానమును స్వాధీనముచేసికొనుట యని తేలుచున్నది. దీనిని పునఃస్మృతియనుట సమంజసమే యగును.

మనముచూచుట చేతను, వినుటచేతను, ఇంకను నిత రములగు యింద్రియముల ప్రయోగించుటచేతను విషయము లనుగ్రహించుచున్నాము. మఱియు అటుపిమ్మట ఆవిషయ ములతో సంబంధము గలిగినట్టియు, పూర్వము మఱచినట్టియు

పెక్కొక విషయమును ఇప్పటి దానితో సజాతీయమైనను,
సజాతీయము కాక పోయినను స్మరింపఁజాలుచున్నాము. కావున
యీ చెప్పఁబోవు రెండు అంశములలో ఒకటి సత్యమై తీరవలయును.
1 మనము జ్ఞానముతోడనే పుట్టుచు దానిని యావజ్జీవము నిలుపు
కొనువారమైనను కావలెను. లేదా 2. పుట్టిన యనం
తరము జ్ఞానార్జనము చేయుచున్నాము; అనఁగా పునః స్మృతికి
దెచ్చుకొనుచున్నాము అనవలయును. ఇట్లు జ్ఞానమునిన
'పునఃస్మృతి' యని యర్థమగుచున్నది.

కావున పుట్టుక సమయమున జ్ఞానశూన్యులముగ
నుంటున్నాము. పునఃస్మృతివలన జ్ఞానకలితుల మగుచున్నాము
అదిన యెడల ఆ జ్ఞానమును మన మెప్పుడు పోగొట్టుకొని
నాము? జ్ఞానముతో గూడినవారమై పుట్టుట లేదని ఒప్పుకొం
దుము. ఇక పూర్వము మనకు జ్ఞానము కలిగిన క్షణముననే
దానిని పోగొట్టుకొంటిమందుమా లేక యింకొక కాలము
నందు పోగొట్టుకొంటిమని చెప్పుదమా? విచారింతముగాక!

సౌందర్యము, శుభము మొదలగు భావనలు శాశ్వత
ములై పఱుగుచున్నవని సదా చెప్పుకొనుచుందుము. పూర్వ
మునందు మనకీ భావములుండి యుండెను; ఇప్పుడును కలవు.
మన కింద్రియగోచరములగు విషయము లన్నింటిని ఈ భావ
ముల ప్రసక్తితోడనే పరీక్షింతుము. ఈ భావముల సాహాయ్య
ముననే మన యనుభవ విషయముల నన్నింటిని ఒండొంటితో
పోల్చి చూచి వాని యునికిని అంగీకరించుచున్నాము. కావున

మన పుట్టుకకు పూర్వమును. మనయాత్మలుండు నవేయని అం గీకరింపవలసి వచ్చుచున్నది.

సోక్రటీసీక్షోరణిని ప్రసంగింపుచుండ సీబీసిటుల శంకించె ను: "ఆనిర్ణయము యుక్తముగ లేదు. అవసరమగు రుజువులో సగము మాత్రమే లభించినది. ఒకడు పుట్టుటకు పూర్వము వాని యాత్మ యున్నటుల చూపబడినది. ఈరుజువు సంపూర్ణము కావలయు ననిన వాని యాత్మ వాని పుట్టుకకు పూర్వ ముండిన తీరుననే వాని మరణాంతరమును నిలిచియుండగలదని నిదర్శనము చూపవలసియున్నది."

అందుకు సోక్రటీసు ఇట్లు సమాధానము చెప్పదొడ గెను: "ఆ యంశ మిదివఱకే స్పష్టము చేయబడియున్నది. జీవులన్నియు మృతులనుండి పుట్టునని యిదివఱకు మనము చేసి యున్న తీర్మానమును ఇప్పటి వాదమునకు తోడుచేసిచూడు ము! ఆత్మకు పూర్వదశ యొకటి కలదు; అది జీవత్వమును పొంది పుట్టుచున్నది; అనుచో అది మృతజీవులనుండియు, మృతస్థితినుండియు రావలసినదేకదా? ఇప్పు డది జననముగాం చవలసి వచ్చుటచేత, పూర్వపు మరణానంతరము అదినిలిచియే యున్నదని ఒప్పుకొనవలయును. కాబట్టి నీవు శంకించు నంశ ము ఇదివఱకే రుజువైయున్నది.

అయినను మీ రీ సమస్య నింకను పరిశీలించుటకు కుతూహల పడుచున్నారు. శరీరమును విడుచు నప్పుడు ఆత్మ గాలిచే నెగురగొట్టబడి విచ్ఛిన్నమై పోవుననియు

ముఖ్యముగ ప్రశాంతవాతావరణములో గాక తుపానుగాలి వీచుసమయమున నొకడు మృతినొందునేని అటుల జరుగుననియు పసికూనలవలె మీరుభీతిని పొందుచునారు.

మిశ్రి పదార్థము మాత్రమే విచ్ఛిన్నము కాగలదు.

ఎటువంటివస్తువు విచ్ఛిన్నము కాగలదు? ఎటువంటి వస్తువు విచ్ఛిన్న మగుచో మనము భీతిలంపలెను? అను ప్రశ్నలకు సమాధానమును గూర్చుకొని పిమ్మట ఆత్మ అటువంటి వస్తువగునా కాదా అని విచారింతము. కూడిక అనగా ద్రవ్య సంఘాతముచే నేర్పడు మిశ్రిపదార్థము మాత్రమే తాను ఏర్పడిన విధము ననుసరించి విచ్ఛిన్నమగును. విచ్ఛిన్నము కానిదేమేని ఉండుచో అది మిశ్రపదార్థము కాక ఏకతత్వమై యుండవలయును. నిర్వికారమై యొకేస్థితియందుండునదిమాత్రమే అమిశ్రపదార్థమగుట సంభవమగును. ఒకేస్థితియందుండజాలక సర్వదా మారుచుండునది మిశ్రపదార్థమై యుండితీరవలయును.

ఉనికి యనునది అనగా సాంకేతిక భాషలో "కేవలాస్థిత్వము" అనునది సర్వదా ఒకే స్థితియందుండుట అని అర్థమిచ్చును. కేవలసమత్వము, కేవలసౌందర్యము, కేవలములగు యితర ధర్మములును మారుటకు వీలుండదు. నరులు, తురగములు, వస్త్రములు మున్నగు సుందరములనదగు వస్తువులు కలవు. అవి కేవలసమత్వము, కేవలసౌం

దర్శ్యము మొదలగు భావనలవలె నిర్వికారమునై యుండ జాలవు. నీవు వానిని తాకి తెలిసికొనగలవు; కంటితో చూడగలవు. ఇతరేంద్రియములతో గుర్తింపగలవు. కాని నిర్వికారమై సుస్థిరముగ నుండువానిని బుద్ధిచేత తర్కించి మాత్రమే భావనచేయ గలుగుదువు. ఇది అదృశ్యమై పఱగును. దృశ్యము అదృశ్యము నని అస్తిత్వము రెండుకోటుల పఱగుచున్నది. దృశ్యమగునది సదా మారుచున్నది. అదృశ్యమగునది నిర్వికార మనదగును.

నరులు శరీరము, ఆత్మ అను రెండింటితో కూడిన వారు. శరీరము దృశ్యాంశము. ఆత్మ అదృశ్యాంశము. శరీర సాహాయ్యమున విషయ గ్రహణము చేయుటనగా ఇంద్రియముల సాహాయ్యమున వానిని ఆత్మ గ్రహించుటయని యర్థము. చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణత్వగింద్రియములను ఆత్మ ఉపయోగించుకొను ననవచ్చును. ఆత్మ అట్లు చేయునప్పుడు సదా చంచలములగు విషయములచే లాగివేయబడి గ్రుడ్డిగా తిరుగులాడును. సంతతము మారిపోవుచుండు విషయముల ప్రసక్తి పట్టుకొనుటచేత త్రాగినవానివలె అది తికమకలుపడి భ్రమలు చెందుచుండును. అట్లుకాక ఆత్మ తనకు తానుగా ఏసమస్యనైనను పరిశీలించునప్పుడు తాను దేనితో సజాతీయమగునో అటువంటి నిర్మలశాశ్వతామృత నిర్వికల్పాఖండ తత్త్వము దరికి చేరును. అటుల తనుతానుగా నుండగల్గు నప్పుడును, ఉండునప్పుడును, అఖండముయొక్క సాంగత్యము

ననే మెలగును. అంతట నది తిరుగులాటమాని శాంతిని బడ యును. మఱియు తానప్పుడు నిర్వికార పరిపూర్ణముయొక్క సంగతి నుండుటంజేసి తానును నిర్వికారమై నిలిచియుండ గలదు. ఆత్మయొక్క ఈస్థితినే జ్ఞానసిద్ధావస్థయని చెప్పుదురు.

ఈవిషయము నింకొక విధముగగూడ పరిశీలింతము. శరీరాత్మలు రెండును సహవాసము చేయునపుడు వానిలో నొకటి బానిసలీల వర్తింపుచుండ రెండవది యాజమాన్య ముచేయుచుండును. ప్రకృతియే అటుల నిర్ణయించుచున్నది. వీనిలో దైవసంబంధమైనది సహజముగ పాలనాధికారము కలిగియుండవలెననియు మర్త్యసంబంధముగలది సహజముగ దాస్యము చేయుచు బానిసయై యుండదగుననియు తోచును.

ఆత్మ దైవీయము, అమృతము, జ్ఞానవంతము, నిరవ యవము, అవినాశి, నిర్వికారము అని తెలిసికొంటిమి. శరీ రమో మానుషము, మర్త్యము, జడము, సావయవము, వినాశి, సవికల్పము నైనది. అటులగుచో స్వభావము చేతనే శరీరము త్వరలో విచ్ఛిన్నమగునది; ఆత్మ చెక్కుచెదరక నిత్యమై యొప్పదగినది అనవలయును. సరే; ఒక్క మను ష్యుడు మరణించునప్పుడు వాని దృశ్యాంశమగు శరీరము శవరూపమున జడప్రపంచమున పడియుండును. అది విచ్ఛి న్నమై చెదిరిపోవును. అయినను శరీరము సయితము తక్షణమే విచ్ఛిన్నమై చెదిరిపోవుటలేదు. ఒకరుడు తరుణవయస్సున మరణించునెడల వాని శరీరము దీర్ఘకాలము సయితము

నిలచియుండగలదు "మమ్మీలను" ఈజిప్టుదేశపు మృతకళేబరములవలె తైలములు రాసి సుగంధ ద్రవ్యములతో భద్రపఱచినయెడల బహుకాలము చెక్కుచెదరక నిలిచియుండనోపును. కొంతకుళ్ళినను వానిలోని కొన్ని భాగములు, ఎముకలు మున్నగువానికి నాశనము లేనట్లే తలంపవచ్చును.

ఇట్లుండ అదృశ్యమగు ఆత్మ ఈ లోకము విడిచి తనవలె తేజోవంతమును, అమలమును, అదృశ్యమునై అప్రత్యక్షలోకమనెడు సార్థక నామముగల పరలోకమునకు పోవును. భగవంతుని అనుగ్రహ మున్నచో నాయాత్మ అక్కడికే త్వరలో పోవునని ఆశించుచున్నాను. అట్టి లోకమునకు పోయి శుభంకరుడును, చిన్మయమూర్తియునగు భగవంతుని సన్నిధానమునవశింతును. ప్రకాశవంతమై, అమలమై, అదృశ్యమైనట్టి ఆత్మ లోకులు పలుకుతీరున తనువునువీడగానె గాలికెగిరిపోయి నాశమగునని తలపదగదు. శరీరబంధముండగను త్యజింప నవకాశమున్నంతవఱకు దాని సంసర్గము తొలగించుకొని మరణకాలమున నిష్కళంకమైయుండు ఆత్మ గతి యేమగునో చెప్పెద వినుడు. మరణకాలమున అది శరీరమలముల నంటుకొనక తన కుశ్రాన్తైయుండు ప్రయత్నమున శరీరప్రసక్తి తొలగించుకొని యేయుండును. ఆ ఆత్మ సదా సాధించి యుండు విద్యయే అది. అనగా ఆ యాత్మ నిరంతరము జ్ఞానాసక్తి గలదై సంతతము మృత్యుసాధననే చేసియుండును

ఇటువంటి దశను సాధించిన ఆత్మ మన పాలిటబడు

ప్రమాదము, దోషము, భయము, విషయవాంఛలు యింక నిట్టి యనర్థము లన్నియు తొలగిపోవ, తనకు సదృశులైనట్టి దివ్యులును, అమృతులును, విజ్ఞాననిధులును అగు వారి చెంత కేగును. ప్రబుద్ధాత్మలు దేవతలతో గూడి ఆనందింపుచు పర లోకమున సత్యజీవనమును గడపుచుండును.

ఇక సంతతము శరీరము నంటిపట్టుకొనియుండి యింద్రి యములపై మోహమువహించి వానికి దాస్యము చేయుచు వానిచేత క్షుద్రముగ నొనర్పబడి విషయవాంఛలకును, భోగ ములకును మఱిగి లోలత్వమున కుపకరించు విషయముల గూర్చితప్ప సత్యమగు దేనినిగాని సంస్మరింపక పతితమై, కళంకితమైయున్న ఆత్మ, శరీరమును విడుచునప్పుడు పరలోక మన్న బెగడొందును; అసహనమును జూపును. ఇహలోకమునే అంటి పట్టుకొనును. అట్టి యాత్మల ఛాయారూపములే స్మశా నములందు సమాధులకడ గానంబడుచుండును. ఇవిసత్పురుషుల యాత్మలు కావు. దుష్టుల ఆత్మలు తమ దుష్కార్యముల ఫలితముగానట్టి స్థితిని బడయును. మఱల శరీరములందు బం ధింపబడు తరుణము వచ్చువఱకును నిటులనుండి, తాము పూర్వజన్మలందు కూర్చుకొనియున్న అభ్యాసముల కనుగు ణ్యములగు నైజగుణములతో నొప్పు శరీరములతో జన్మిం చును. మితిమీరి తిను తిండిపోతు పందిగనో, క్రూరకర్ముడు డేగగనో తోడేలుగనో, లంచగొండి కుక్కగనో, లేక యిట్టిగుణములతో హీనత ననుభవించు నికృష్ట నరుడుగనో

పుట్టును. ఉత్తమశీలురు సంఘోపకారులుగను, పూజనీయులుగను, సుఖవంతులుగను పుట్టుదురు

సంపూర్ణముగ నిర్దోషులును తత్వపరాయణులును జ్ఞానానంద సంధాయకులునుమాత్రము దేవతాగణములలోజన్మింతురు. ఆకారణముచేత వారీలోకమున భోగముల కాశించకుండ, లాలసాలంపటమున జిక్కుకొనక సంయమనముపూని వర్తింతురు. వారి సంయమనమునకు గారణము లోభత్వముకాదు; అవమానములకు వెఱచుట భీరుత్వము కాదు. కీర్తి ప్రతిష్ఠలకగు నారాటమును గాదు. సద్గతిగోరు బుద్ధిమంతు లెవరును పరుల నిగ్రహాను గ్రహములను పాటించి వర్తించువారుగాక, సద్గతి ప్రాపించు నిమిత్తము స్వధర్మనిర్వాహణకాముల్లై నిగ్రహము పూనుదురు.

తత్వపరాయణత యలవడని కాలమున ఆత్మ శరీరమున బంధింపబడి, యందుండి తానుచూడగలంతమట్టుకే చూచుచు పరమ పామరత్వమున బడియుండును. తనకా కారాగృహవాసము కామముచే సంభవించెనని తెలియదు. ఆ దశలో అనుభవించు దుఃఖములు ఫలించి తత్వవిచారణాభిలాషపొడమును; ఇంద్రియముల మోసపు త్రాళ్ల నుండి తప్పించుకొను యత్నము చేయుమని ప్రోత్సహించును. అత్యంతావసరమగు నప్పుడు తప్ప ఇంద్రియముల వినియోగించుకొనవలదని హెచ్చరించును. వాని బారి నుండి విడివడి తనకు తానై నిలచియుంట శుభకరమని బోధించును. మనోవికల్పములకు లోబడవలదని

యుపదేశించును. సత్యతత్వమును వివేకముచేసంపాదింపనగునే గాని, దృశ్యప్రపంచాటోపముల మూలమున ప్రాపింపజాల నని రుజువు చేయును. తత్వవిదుని యాత్మ బంధవిముక్తి కడ్డు పడుట దోషమగునని భావించి, తనకు సాధ్యమగు నంతవఱకు ఐహికములగు సుఖము, కామము, దుఃఖము, భయము, వీనినుండి దూరముగనుండును. ఎందువలన ననగా నరుడు సుఖము, భయము, దుఃఖము, కామము మున్నగు వాని యారాటమున జిక్కునప్పుడు, రోగముల వలనను కామతృప్తికి పూనుటచే గలుగు కీడుల వలనను మాత్రమే గాక యీ కామాది దుర్గుణములవలననుసయితము బాధలు వచ్చునని తత్వజ్ఞానుని యాత్మ బాగుగ గ్రహించును. మహత్తమమగు కీడులన్నింటిని ఇది భరించునుగాని, లెక్కసేయదు. అనగా నాభావ మిది: సామాన్య మానవుని యాత్మకు సుఖదుఃఖావేశములు కలిగి నప్పుడు, ఆ యనుభూత విషయమే దైనను, స్వతస్సిద్ధము గాకున్నను, విశిష్టమై సత్యమై పఱగునని యది భావించును. అటువంటి యనుభూత విషయములు ప్రధానముగా దృశ్యములై యుండును. ఆ దశలో ఆత్మ పూర్తిగ శరీరము యొక్క బంధనమున బడియుండును. ప్రతి సుఖమును ప్రతి దుఃఖమును ఒక విధమగు మేకు! ఈ మేకులును చీలలును ఆత్మను శరీరమునకు బిగించివేసి, శరీరమేమి చెప్పినను దానినెల్ల సత్యమని యొప్పునటులచేసి, దానిని శరీరస్వభావమునే కల్పనచేయుచుండును. ఆకారణమువలన శరీరముపొందు భ్రాంతులును ఆనందము

లును తనకును గల్గుటంజేసి, దానిమార్గమునే, దాని జీవన విధానమునే అవలంబింప వలసిన దగును. కావున నది శరీరమును విడుచు సమయమున దానిచే కళంకితమై యుంటవలన పరలోకముం జేరునప్పుడది నిర్మలముగ నుండ జాలదు. ఆ హేతువుచేత నటువంటియాత్మ వేగిరమే యింకొక శరీరములోనికి పడిపోయి, నేలలో నాటిన విత్తువలె, వేరులు పాతుకొనును. కాబట్టి దైవీయమును, నిర్మలమును, నిశ్చలమునగు తత్వప్రాప్తి లేకుండ పోవుచున్నది.

మఱియు నీ కారణములనుబట్టియే, సత్య తత్వపరాయణులగువారు ఇంద్రియ నిగ్రహమును వహించి ధీరులై యుండుట; లౌకిక లాభాపేక్షతోగాదు. తత్వపరాయణుని యాత్మ తనకు ముక్తినిగూర్చుకొనుటే తత్వజిజ్ఞాసయొక్క గమ్యమని భావించును. తత్వజిజ్ఞాస తనకు దేని దాస్యము నుండి ముక్తినొసగునో, అటువంటి సుఖదుఃఖముల దాస్యమున పడిపోవుటకు మఱల నిచ్చగింపదు. ఏమేని కర్మను చేసినను కర్మరాహిత్యము కొఱకైయే చేయును. కాని బంధనముల గల్పించుకొనుటకు చేయదు. అటులనా యాత్మ శాంతిని గూర్చుకొనును; సదా జిజ్ఞాస చేయుచు దానియందే నిమగ్నమైయుండును. సత్యమును, దివ్యమును, నిత్యమునగు దాని ధ్యానమునే చేయుచు దానివలననే ప్రవర్ధనము గాంచును. ఈ రీతిగా తా నీ జీవనయాత్రను గడుపుచు, మరణానంతరము తనను బోలునట్టియు తన నైజమున కర్హ

మైనట్టియు తావునకుబోయి, ఈజన్మయందువాటిలు ననర్థముల నన్నిటి నుండి మోక్షమును బడయుదునని విశ్వసించును. ఓ నా మిత్రులారా! ఇట్టుల పోషింపబడి, శిక్షణమును పొందిన యాత్మ తాను శరీరమును విడిచి చనునప్పుడు, ఛిన్నభిన్నమై, గాలి కెగిరిపోదునేమోయని గాని, మొదలే లేకుండబోయి సర్వ నాశము పొందుదునని గాని భీతిల్లదు సుడీ! దీనినిగూర్చి మీకేమయిన సందియములున్న యెడల, వానిని దెలుపుటకు వెనుకాడవలదు. ఈవివరణము నింకను సూక్ష్మతరమును సమగ్రమునగు మార్గముననడుపవలయు నని మీయభిప్రాయమగుచో మీ భావముల వివరింపుడు. నా సహచర్యము వలన ఫలము గలదని మీరు తలంచుచో నన్ను గూడ మిమ్మనుసరింపనిండు"

అంత సిమియ సిల్లు మరణాసన్న సమయమున వానిని శ్రమపెట్టుట యుచితము కాదని సంశయము దెలుప సోక్రటీసు మహాశయు డిట్లనెను.

మృత్యువు దుర్గతి గాదు

మిత్రమా! నా కిప్పుడువాటిలినది దొక దుర్గతిగా తలపోయుట లేదని నేను నీవంటి వానికే నచ్చజెప్ప లేకపోయిన యెడల, నా సహజ చిద్వైఖరిని వీడి యిప్పుడు కృపణుడనై యుంటి నని నీవు సంశయించుచో, ఇతర జనులకు నచ్చజెప్పుట దుర్లభము. హంసలకు మరణ మాసన్నమైనదని తెలి

యువచ్చినప్పుడు, పూర్వము కంటె బిగ్గఱగా నెలుగెత్తి గానముచేయును. ఏలన అవి తమ స్వామి యగు భగవంతుని సన్నిధానమునకు బోవుచుంటిమను నానందముతో నిండిపోవును. రానున్న స్థితిని గ్రహించుటలో నేను వాని కంటె దీనతరావస్థలో నుంటి నని నీ వభిప్రాయపడుచున్నట్లున్నది. మరణభీతి గల మానవులు, హంసలును తమ మరణముం గూర్చి దుఃఖించుచు, విలాపము చేయుటకే ఎలుగెత్తి యఱచు నని పలుకుదురు. ఆకలిగాని చలిగాని మఱేబాధగాని కలుగు నప్పుడు ఏపక్షియు రుతము చేయ దనుటను వారు మఱచుచున్నారు. చిలుకయు, గోరువంకయు మైనాపిట్టయు గాని హంసగాని దుఃఖముచేత గానము చేయునని నేను తలంప జాలను. హంసలు భగవంతుని వత్సములు గాన వానికి భవిష్యత్తు తెలియుననియు రానున్న శుభముల, గుఱించి గానము చేయుననియు నా నమ్మకము. కాబట్టి యవి తమ యావజ్జీవమునందు కంటె మరణ దివసమున మహానంద గానముచేయును. నే నీహంసలకు సహచరభక్తుడను; వాని దైవతమునకే నేనును స్వార్పణము చేసికొనియున్న వాడను; వానికి వలెనే నాదైవము నాకును భవిష్యత్సూచన నిచ్చి యున్నాడు. ఈ జీవనమును బాసిపోవుటలో నేను పక్షులకంటె హెచ్చుగ దిగులు పడుట లేదని నా విశ్వాసము. నన్ను శ్రమపెట్టుచుంటి మనుకొనక ఆదండనాధికారులు మిమ్ము మాటలాడ నిచ్చునంతవఱకు నాతో ముచ్చటింపవచ్చును. నీయిష్టము వచ్చిన ప్రశ్నల

లభించవచ్చును; సంశయము నెంతమాత్రమును పెట్టుకొనకుడు"
-అంతట సిద్ధయ నిట్లు వచింపదొడగెను. ఈ విషయములను
గురించి యీ జీవితములో ఇదమిద్ధమని తేల్చుట దుర్లభము.
బహుశః అసంభవమును కానగును. అయినను సర్వవిధముల
బరిశోధించుటలో తనకిక సాధ్యముకాదని తోచునంతవఱ
కును, పూనిక వహింపనివాడు శుద్ధపామరు డనవలయును.
విజ్ఞులవలన నేర్చిగాని, మనంతట మనము పరిశోధించి
గాని పరమార్థ సత్యములను నిర్ధారణ చేయవలసియుండును.
అది సాధ్యపడదా, మానవ నిర్మిత శాస్త్రమునందు అత్యం
తము సహేతుకముగ దోచుదానిని అవలంబించి, తెప్పకొ
య్యానమ్ముకొని యేఱు దాటువానివలె జీవనస్రవంతిని తరింప
సాహసింపవలసియున్నది. అదృష్టవశమున భగవ దుద్దిష్ట
శాసనమేదేని లభించి, దృఢతర నౌకారాజమువలె సుఖ
తరముగను సురక్షితముగను నావలి యొడ్డు చేర్చుచో
ధన్యులమే !

ఆత్మ లయవంటిదగునా ?

ఇక నన్ను బాధించు శంకను నివర్తి చేసికొనుటకై
నిన్నొక ప్రశ్న నడిగెదను; సంగీతమున 'లయ' అనుదాని
కిని ఉపకరణములకును నీవాదనను అనువర్తింపజేయవచ్చును.
శ్రుతిచేసిన వీణలోని 'లయ' అదృశ్యమైనది; స్థూలము
కానిది; సంపూర్ణముగ సుందరమును దివ్యమునై యొప్పు

నది. వీణెయు దాని తీగలును స్థూలములు, శరీర మువంటి స్వభావముగలవి; మిశ్రపదార్థములు (సావయ వములు, భౌతికములు; నశ్వరముల బోలునవి, సరిగదా వీణె పగిలి తీగెలు తెగినప్పుడుగాని సడలిపోయినప్పుడు గాని 'లయ' యనునది నాశనమగుట లేదని నీవాదము ననుకరించి పలు కుదు మనుకొనుము; 'లయ' శాశ్వతముగ నిలిచియుండవల సినదే అని తర్కింతు మనుకొనుము. భూతవికారములగు వీణె యు తీగెలును శాశ్వతముగ నుండునని వాదించుట సాధ్యము కాకపోయినను, ఈ తీగెలు తెగిపోయినంతనే, దివ్యమై అమృ తమై పరగు 'లయ'యు నాశమగుచున్నది ఆతీగెల కంటెను వీణె కంటెను ముందుగనే నాశనమగుచున్నది. 'లయ' శాశ్వ తమై యెచ్చోటనో యున్నదనియు, ఈ కొయ్యయు లోహపు తీగెలును దానికంటె ముందుగనే విచ్ఛిన్నమై పోగలసనియు నొకడు వాదన చేయవచ్చును. మఱియు మనలో చాలమందికి ఆత్మ బహుశః మిశ్రపదార్థమేమో యను సంశయము కలదని నీకును తెలియును. ఉష్ణము శీతము, పొడి తడి, మాంసము యెముక యిటువంటి తత్వములు చక్కగను తగు పరిమాణ ములతో సమ్మిళితము చేయబడి శరీరముగా నిర్మితమై కూడి యుండు స్థితి 'లయ' వంటిదన వచ్చును. అప్పుడు ఆత్మయు నొకవిధమగు 'లయ' యే యుందుమా? విషయము సుగ్రా హ్యమై పోగలదు. శరీరము మితిని దాటి సడలిపోవు నప్పుడు గాని, రోగములు మున్నగు ననర్థములచే వీణెయొక్క తీగె

లను అతిగ లాగి బిగించునటుల, పీడింపబడునప్పుడు గాని గాన మునందలి 'లయ' వలెను, చిత్రకళలందలి సామరస్యము వలెను, ఆత్మ తానెంత దివ్యమైనదయినను వెంటనే నాశము గావలసినదే! శరీరమున మిగులునవో దహించి వేయువఱ కును, లేక కృళ్లిపోవువఱకును అంతకంటె హెచ్చుకాలము కూడ నిలిచియుండ గలవు. ఆత్మయన దేహతత్వ సంఘాతము వంటిదే యనియు, మరణ మనునది స భవించగనే మొట్ట మొదటనే ఆత్మ నాశము కాగలదనియు వాదించువానికి సమాధాన మేమి చెప్పగలము.'

నరుని యాత్మకు పూర్వ జన్మ లున్నను శాశ్వతమా ?

అంతట సోక్రటీసుచేత హెచ్చరింపబడి సీబీసుకూడ తన సందేహము నీ క్రింది రీతిని దెలిపెను.

'నాది ప్రాత యాక్షేపణయే. నరరూపములదాల్చుటకు పూర్వము ఆత్మకు అస్తిత్వము కలదని నీవు చాల సమర్థతతో విశదము చేసితివి. కాని నరులు మృతినొందిన యనంతరము వారి యాత్మలు 'శాశ్వతముగ' నిలిచియుండునా యను నా యాక్షేపణ యటులనే యున్నది. సిమియసు సూచించినటుల గాక శరీరము కంటె ఆత్మ బలతరమనియు, స్థిరతరమనియు నొప్పుకొందును. నరుని అల్పతరాంశమగుశరీరము మరణానంత రము కొంతకాలమైనను నిలిచియుట కండ్లఱ జూచుచును అంతకాలమైనను మన జాలని ఆత్మ యేమాత్రమైన నేమి బల తరమునగునా యన సమాధాన మిది. ఒక కథ చెప్పెదను

ముసలి సాలెవాడొకడు మృతినొందినాడు. ఆతడునాశమందక యెక్కడనో పరలోకమున నిలిచియుండును; ఏలయన వానిచే నేయబడి మరణకాలమున వానిచే ధరింపబడియున్న వస్త్రము నాశము గాలేదు. నాశము చేయబడనులేదు. వస్త్రము కంటె వాని శరీరము బలతరము; శ్రేష్ఠతరము. అయినను ఆవస్త్రముకంటె ముందుగ వాని శరీరము విచ్ఛిన్నమై నశించుచున్నది. వాని శరీరము కంటె వాని ఆత్మ బలతరమైనది శ్రేష్ఠతరమైనది అయినను దైవివిధమున వాని శరీరము కంటె ముందుగనే నశింపవచ్చునుగదా? ఈ సందర్భములో ఇటుల తర్కింపనగును. ఆసాలెవాడు చాల వస్త్రములను నేసినాడు, ధరించినాడు అవినాశనముకాగా వాని శరీరము నిలిచియున్నది. కాని తుది వస్త్రము నశించులోపల వానిశరీరము నాశమొందినది. అటుల నేయనేకశరీరములను సృష్టి చేసికొనుచు, వానిలో నివసించుచు వచ్చినఆత్మ, తుది దగు నరశరీరమును ధరించి, మరణకాలమున దీని కంటె శీఘ్రతరముగా నశించునేమొ! అత్మయనేకజన్మల నందుచు నరజన్మకు పూర్వము ఉండియున్నదనినను, తుదిదగు నరజన్మానంతరము మిగిలియుండు నని యెట్లు విశ్వసింపదగును? తుదివస్త్రమును, తుదిశరీరమును విడిచి ముసలి సాలెవాని యాత్మ నాశమైనదనరాదా యని యనేకులు శంకింతురు. ప్రతి జన్మకునంతమున ఆత్మకు హాని లేక పోవచ్చును; కాని తుదిశరీర పతనానంతరము నాశమందవచ్చును. ఆత్మకృశ్యవస్తువు కానందున, స

మాటలను బట్టి ఆత్మ శాశ్వతమని భ్రమించుట కంటె దాని మరణముం గూర్చి శ్రద్ధ వహించుట మంచిది!"

ఈ పలుకు లాలకించిన యచ్చటి వారందఱును, సోక్రటీసు బోధలన్నియు భగ్నమైనవని వెఱగుపడిరి; రిచ్చపాటుం జెందిరి. సోక్రటీసుమాత్రము, నిశ్చలుడై, మిగుల నాదర మొప్ప వినుచు, శాంతముగను వివరముగను చిన్నిచిన్ని ప్రశ్నల నడుగుచు సమాధానములను వారిచేతనే జెప్పించుచు నీ క్రింది యంశములను జక్కగ బోధించెను. మోమోటములేక తన వాదన సిద్ధాంతములలో నిసుమంత లోపమున్నను వెల్లడింపు డని హెచ్చరింపుచు నిటుల ప్రసంగమును సాగించెను. దాని సారాంశ మిది.

సమాధానము.

మీరాయిరువురును జ్ఞానమనునది పునఃస్మృతి యని యంగీకరించియుండిరి. ఆసిద్ధాంతము ననుసరించి, ఆత్మలు శరీరములో బంధింపబడుటకు పూర్వము, ఎక్కడనో యొక్కచోటున నుండి తీరవలయునుగదా! సరే, 'లయ' యనునది మిశ్ర పదార్థము, అనగా అవయవములతో గూడిన దంటిరి. అదితనకు పూర్వము కొన్ని స్వరములు పుట్టి వాని సమ్మేళనము ఘటిల్లినగాని యేర్పడదు. ఇట్టి 'లయ'ను బోలి ఆత్మ దేహ తత్వములు సరిగా మేళగించుటచేత నేర్పడునదే యనెడు పక్షమున పునఃస్మృతి సిద్ధాంతము నిలువజాలదు. ఏయేతత్వములు గూడి

'లయ' యేర్పడునో వాని జననమునకు బూర్వము 'లయ' పుట్టినదనుట యెంతమాత్రమును పొసగదు కదా! ఇక నర శరీరమున బ్రవేశించుటకు బూర్వము ఆత్మ కలదని తీర్మానించితిమి. ఇప్పుడు 'లయ'కు పోల్చి ఆ యాత్మ యొక్క పుట్టుకకు పూర్వము పుట్టియుండదని,శరీరతత్వములతో ఆత్మ నిర్మాణమగునందుమా? ఆత్మను గూర్చి నీవు సమ్మానించునట్టి విషయములకు పొందిక కుదురుటలేదు. వీణె, తంత్రులు, ధ్వనులు అను వానికి సమరసవరనము కూర్చబడక పూర్వము, లయ పుట్టి యుండవలయును. 'లయ'యో వీనికన్నింటికిని తరువాత పుట్టును; కాని వానన్నింటికంటె ముందుగ నాశమగును. ఈసీ తీర్మానమునకును, జ్ఞానమనగా పునఃస్మృతియను సిద్ధాంతమునకును సఖ్యత పొసగుటలేదు. వీనిలో నే సిద్ధాంతమును స్థిరముగ నొప్పుకొందువు?"

ఇట్లడుగ సిమియసు పునఃస్మృతి సిద్ధాంతము నిశ్చంకముగ నంగీకరించుటచేత ఆత్మకును లయకును పోలిక నిలువజాలదని, తనవాదన నుపసంహరించుకొనెను. సోక్రటీసు సింకను నిట్లు పలికెను. ఈసమస్య నింకొకతీరున విమర్శింపవచ్చును. "లయ"గాని యింకేసంఘాత ఫలముగాని, తానేర్పడుటకు ఆధారములయియుండు తత్వముల నతిక్రమించి వానికి భిన్నమగుదశను పొందజాలదు. వానిని తిరస్కరించి తాను స్వతంత్రముగ నేపనినిగాని యొనర్పజాలదు.

ఆత్మ ఏయే తత్వములతోగూడి వర్తించునో, ఆ తత్వ

ములనన్నింటిని శాసింపుచున్నది. జీవితమంతటియందును ప్రతి విషయమునకును ఆత్మ వాని నెనుక్కొచునే యున్నది. ప్రతి విషయమునందును వానిపై నధికారము వహించి, వానిని శిక్షింపుచున్నది; ఒక్కొక్కప్పుడు కఠినముగ శిక్షించుటయు కలదు. గరిడీసాము, ఔషధప్రయోగము మొదలగు బాధకరశిక్షణ విధానముల ప్రయోగించును; కొన్నియెడల తేలిక శిక్షణముల గఱపును; ఒక్కొకప్పుడు భయపెట్టును. కావున మిత్రములారా! ఆత్మను "లయ" యనుటతప్పు. ఇక రెండవదగు సిబీసు వాదనను విచారింతము.

ఆత్మ బలతరమును దైవీయమునై, మనము నరజన్మ మెత్తుటకు పూర్వము "అస్తిత్వము" గలదని ధ్రువపఱుపబడెను. ఆరుజువు ఆత్మ అమృతమనుటకు రుజువు కాదు. చాలకాల మొందున్నదనియు, చాలకాల ముండి యుండి పూర్వదశయందు చాలవిషయముల నెఱిఁగి, చాలకార్యముల గావించె ననుటకు మాత్రమే ఆరుజువు ప్రయోజనకారి కాగలదు. కాని అంత మాత్రముచేత అమృతము శాశ్వతము ననుటకు వీలుండదు. నరశరీరమునను దాని ప్రవేశమే దాని వినాశకారణమగు జాడ్యము వంటిదని సిబీసు సూచన. మఱియు ఈనరజన్మను దుఃఖములతో గడపి, మరణానను సంఘటనమున సర్వనాశమగుననుచు, ఆయా శరీరములం దాత్మ ఒక్కతడవ ప్రవేశము చేసినను చాలసార్లు చేసినను ఆత్మ నిత్యమని రుజువుచేయజాలని యెడల పిచ్చివారైననే తప్ప, ప్రతివాడును మరణమనిన భయపడవల

సినదే అని సీబీసు వాదన.

ఓ సీబీసూ! ఒకటిని ఒకటికి చేర్చునప్పుడు, ఇంకొకటి తనతో చేర్చబడుటవలన మొదటి ఒకటి ఎందుకు రెండైన దందుమో; లేక యిప్పుడు క్రొత్తగా చేర్చబడిన ఒకటి తాను దేనికి చేర్చబడెనో ఆ ఒకటితో గూడి ఎందుకు రెండైనదం దుమో నాకు విశదమగుటలేదు. అవి కలిపివేయ బడుటవలన గాని, లేక ఒక దాని ప్రక్క నొకటి పెట్టబడుటవలనగాని, ఒకటి రెండగుటకు కారణము తెలియుటలేదు మఱియు అవియే వేఱుగా నున్నప్పుడు రెండెందుకు గావో తెలియుట లేదు. ఇంకను చూడుడు; ఒక దానిని రెండుగా విభాగించి నప్పుడు, ఆవిభజనచేత ఒకటి రెండయ్యెనందురు. అట్లగుచో సరిగా విరుద్ధకారణములచేత ఒకటి రెండగుచున్నది. అను చున్నాము! మొదటియుదాహరణలో సంకలనముచేత అనగా ఒక దానిని ఇంకొక దానికి చేర్చుటచేతను; రెండవ యుదా హరణలో ఒక దానినే విభజించుటచేతను ఒకటి రెండగుట సంఘటిల్లుననుచున్నాను!

కేవల ధర్మములు.

ఇట్లు విచారించుడు: ఒకటి అనుదాని పుట్టువేటుల ఘటిల్లుచున్నదో నేనింకొక విధముగా గ్రహింపజాలితిని. ఆవిషయమున మీరును నాతో నేకీభవింతురేమొ చూడుడు: కేవల సౌందర్యముగాక ఇంకనే దేని సుందరముగా కాన్పించు

నెడల నది కేవల సౌందర్యాంశమునొకింత పంచుకొని తీరవల యునని నాయభిప్రాయము. ఇంతకు మించి వేఱు కారణము లున్నవనిన నేను గ్రహింపజాలను. ఏదేని యొకవస్తువు దీప్తి వంతములగు రంగులు గలదగుట చేతనో, చక్కని ఆకారము గల దగుటచేతనో, మఱేకారణముచేతనో, సుందరముగ గాన్పించుచున్నదనిన యెడల నేనొప్పుకొనను. అన్ని సుందర వస్తువులును కేవల సౌందర్యధర్మమును తమయందు ఇముడ్చు కొనుటచేత మాత్రమే సుందరములు కాగల్గుచున్నవి. అన్ని పరిణామముల విషయము నిట్టిదే. పెద్దవగుట, చిన్నవగుట, పొడవగుట, పొట్టివగుట యిటులనే. ఇది మూఢభావమని మీరు నవ్వుదురుగాక. కేవల ధర్మమును పంచుకొనియే యేపైనను అధర్మముగలవగుచున్నవని నానిశ్చితాభిప్రాయము.

పరిమాణ ధర్మమనునదియే పెద్దవస్తువులను పెద్దవాని గను, చిన్నివస్తువులను చిన్నవానిగను చేయుచున్నది. ఒక మనుష్యుడు వేఱొకనికంటె తలచేత పొడవనిగాని, తలచేత పొట్టియనిగాని నీ వంగీకరింతువా ? పరిమాణధర్మము చేత, అనగా పొడవరితనము తనయందున్న యెడల పొడవరియగును లేదా పొట్టితనము తనయందుండుటచేత పొట్టియగును.

పది యెనిమిది కంటె రెంటిచేత పెద్ద దగు చున్నది అనియు, అటుల పెద్దదగుటకు రెండు కారణ మనియు చెప్పుట ఆక్షేపణీయము. పదియెనిమిదికంటె సంఖ్యా ధర్మముచేత పెద్దదగుచున్నది. సంఖ్యాధర్మమే పది పెద్దదగు

టకు కారణము. అటులనే ఒకకట్టె మూడు మూరల పొడవుగల దానికంటె జేనచేత పొట్టిదగుననిన అంగీకరింప దగదు. అది పరిమాణధర్మముచేత పొట్టిదగుచున్నది. కాని మూరలచేతను జేనలచేతను పొట్టిదికాజాలదు.

అటులనే ఒకటిని ఒకటికి చేర్చినప్పుడు రెండగుటకు సంకలనము కారణమనిగాని, లేక ఒకదానిని రెండు ముక్కలు చేసినప్పు డది రెండగుటకు విభజనము కారణ మనిగాని పలుకునెడల నంగీకరింపదగదు. తన స్వకీయ వ్యక్తిత్వ ధర్మమును పొల్గొనుటచేత తప్ప, ఏవస్తువునకును ఉత్పత్తి, అనగా జననము కలుగజాలదు. ద్వైతధర్మమును పొల్గొనుటవలన తప్ప రెండున కుత్పత్తి సంభవము కాదు. సంకలనములును విభజనలును హేతువులుగ గ్రాహ్యములు కాజాలవు.

సిమియసు సోక్రిటీసుకంటె పొడవరి; సీబీసుకంటె పొట్టివాడు; అనునెడ సిమియసు రెండు ధర్మములను పొల్గొను చున్నాడు. పొడవరితనము పొట్టితనము అను రెండు ధర్మములు వానియందు సంక్రమించుచున్నవి. సిమియసు సోక్రటీసుకంటె పొడవరియనునప్పుడు అతడు సిమియసు అగుటచేత పొడవరియగుటలేదు. పొడవరితనము వానియందుండుటచేత అట్లగుచున్నాడు, మరియు అతడు సోక్రటీసుకంటె పొడవరి యగుట సోక్రటీసు సోక్రటీ సగుటవలననుకాదు. సిమియసు పొడవరితనమును సోక్రటీసు పొట్టిదనమును పోల్చుటవలన అది ఘటిల్లుచున్నది. మరియు సిమియసు సీబీసుకంటె పొట్టి

యగుట సీబీసు సీబీసగుటవలనను కాదు. సీబీసు పొడవరి తన మును సిమియసు పొట్టితనముతో పోల్చుటచేత ఘటిల్లు చున్నది. ఈవిధముగా సిమియసును ఇద్దరి నడుమనుంచి సిమియసు పొడవరియనియుపొట్టియనియు చెప్పుచున్నాము. ఒకని పొట్టితనమును ఇంకొకని పొడివరి తనముచేతను, రెం డవ వానిపొడవరితనమును మొదటివాని పొట్టితనముచేతను కల్పన చేయుచున్నాము. అనగా పరిమాణ ధర్మముచేత కల్పనచేయుచున్నాము. నేను గ్రాసుతో తూచినట్లు మాట లాడుచు తర్కించుచున్నాను. ఎందుచేత ననగా నేను భావన చేయుపద్ధతి ననుసరించి మీ మీ భావనలను నడుపగోరు చున్నాను.

కేవలపు పెద్దతనము పెద్దదగుటగాని చిన్నదగుటగాని సంభవింపదు. మనయందున్న పెద్దతనమును చిన్నతనమును తనయందిమిడ్చుకొనదు; ఇంకొక దానిని తన కతీతముగను పోనియదు. పెద్దది తనకు భిన్నమగు చిన్నదిదాపునకు రాగనే దానికి లొంగి పారిపోవలెను; లేదా నశింపవలెను. నాస్థితి లోనేనుండి పొట్టితనమునే స్వీకరించి ఎప్పటి యటుల నేను పొట్టివాడ నయ్యేయుండు తీరున, పెద్దది కొద్దితనమును స్వీక రించి తాను తానుగాక మారి, తనస్థితిని నిలుపుకొనుటయు పొసగదు. పెద్దతనము పెద్దదిగా నిలిచియుండి చిన్నది కాజా లదు. అదే విధముగా చిన్నతనము పెద్దదిగా నగుటయు సంభ వింపదు. ఇట్లే ద్వంద్వములలో నొక్కొక్కటి స్వధర్మమును

నిలుపుకొనియుండియు తనకు విరుద్ధమగు స్వరూపమును పొంద జాలదు. అట్టి మార్పునకది లోబడనేని తాను రూపుమాసి నాశము కావలసివచ్చును."

సోక్రటీసు ఇట్లు పలుకగానే అచ్చటి వారిలో నొకరు 'హెచ్చగునది తగ్గుదానినుండియు, తగ్గునది హెచ్చగుదాని నుండియు పుట్టుననియు ద్వంద్వములు పరస్పర వైరుధ్యము గలవానినుండి పుట్టుననియు ఇంతకు పూర్వమేకదా మనము చెప్పికొంటిమి! ఆసిద్ధాంతమునకిది విరుద్ధముగ కాన్పించుట లేదా?' అని శంకించిరి.

సందేహనివారణ.

అంతట సోక్రటీసు ఇట్లు విశదముచేసెను;"మంచి విమర్శనము! ఆరెండు ప్రతిపాదనలకునుగల భేదము కాన్పించుట లేదా? ఒకవిషయము దాని వ్యతిరేకవిషయమునుండి పుట్టునని చెప్పుకొని యుంటిమి. ఇప్పుడో మనయందుగాని ప్రకృతి యందుగాని చూపట్టు నొకవిషయము తానే తనకు వ్యతిరేక విషయముగా మారజాలదని చెప్పుచున్నాము. అప్పుడు ద్వంద్వధర్మమును స్ఫురింపజేయు వస్తువులనుగూర్చి ప్రసంగింపుచు వాని వాని వ్యతిరేకనామముల చేత పేర్కొంటిమి. ఇప్పుడో స్వతస్సిద్ధముగ భిన్నములగు విషయములగూర్చి ప్రస్తావించుచు, వాని స్వకీయములగు ప్రత్యేకనామముల చేత వానిని సూచింపు చుంటిమి. ఇవి పరస్పరము ఒండొంటి

నుండి పుట్టునవి కావు. భిన్నవిషయములలో ఒకటి తనకు దానే విరుద్ధము కాజాలదు. శీతము ఉష్ణము అనబడు ద్వంద్వధర్మము లున్నవిగదా ! అవియే మంచును నిప్పును అనవచ్చునా ? శీతము మంచుకన్న వేఱు; ఉష్ణము నిప్పుకన్న వేఱు. మంచు ఉష్ణమును స్వీకరించి తన స్వస్వరూపముతో మంచును, ఉష్ణమునునై యుండజాలదు. వేడి దరికిరాగానే తాను తొలఁగి పోవలెను, లేదా నాశముకావలెను. అగ్నియు, శీతము దరి చేరునప్పుడు తాను తొలఁగిపోవలెను; లేదా నశింపవలయును. అది శీతమును స్వీకరించుటకోర్చి తాను నిప్పును శీతమును అయి స్వస్వరూపముతో నుండజాలదు.

ద్వంద్వలక్షణములలో నేదియు తనవ్యతిరేక ధర్మముతో పొత్తునంగీకరింపదు. ఇంతేగాక అట్టి వ్యతిరేక ధర్మము గల దేని పొత్తునుకూడ సహింపదు. శరీరమును సజీవముగ నొనర్చుటకు దానిలో ఆత్మయుండవలెను. దేనియందు ఆత్మ యుండునో అదెల్ల సజీవమనవలెను. జీవమునకు వ్యతిరేకము మృతి; జీవమునకు మృతితో పొత్తు కుదురదు. ఆత్మ తాను వహించుదానియందు, అనగా సజీవశరీరమందు జీవవ్యతిరేకమగు మృతి నంగీకరింపదు. సరి అనుభావము బేసి అనుభావము నంగీకరింపదు. సరిసంఖ్యయందు బేసియను లక్షణమునకు తావులేదు. న్యాయము శ్రావ్యము అనుభావములు అన్యాయము అశ్రావ్యము అనుభావముల నంగీకరింపవు. ఈద్వంద్వలక్షణములతో నొప్పువిషయములలో దేనికిని తన లక్షణము

లకు వ్యతిరేకములగు లక్షణములుగల విషయములతో పొత్తు కుదురదు. మృతికి వ్యతిరేకము అమృతము. ఆత్మ మృతి నంగీకరింపదు. కావున ఆత్మ అమృత మనవలయును.

మరల చూడుడు. శీతము అవినాశియగునేని మంచునకు ఉష్ణము దాపరించునపుడు ఆ శీతము వెడలిపోయి నాశమందకుండ నిలుపవచ్చును. కాని శీతము ఉష్ణము నంగీకరించియు నశింపక నిలచియుండు ననజాలము. అటులనే ఉష్ణము అవినాశియైనయెడల ఉష్ణమునకు శీతము దాపరించునపుడు ఉష్ణము నిర్మూలమై నశింపదు. అది తొలగిపోయి సురక్షితముగ నుండును. అటులనే అమృతము మృతము కాజాలదు. అమృతమగునది అవినాశియై యుండితీరవలయును కావున మృత్యువు తనపైన బడునప్పుడు ఆత్మ నశించు ననజాలము. అది అమృతమైయుండియు నాశము నెట్లు పొందగలదు? నరునికి మృతిసంభవించునపుడు వానిమర్త్యాంశమగు శరీరము మృతి పాలగును. వానిలోని అమృతాంశమగు ఆత్మమృతికి దూరముగ జని సురక్షితముగ అవినాశియై యొప్పును. కావునమనము మృతినొందునప్పుడు మనయాత్మలు సత్యముగా పరలోకమున నిలిచియుండునని చెప్పుకొనవలెను.

పునర్విమర్శనము.

ఈ యంశమునుగూర్చి గాఢముగా పునర్విమర్శనము చేయుడు. ఆత్మ నిత్యుననుట సత్యమగునేని జీవితకాలమని

మనము వ్యవహరించు కాలపరిమాణము వలెకేగాక సర్వకాల మును దానిక్షేమము నరయవలయును. ఉపేక్షించుచో గలుగు నపాయ మెంతయు భయంకరముగతోచును. మరణముసర్వ విషయములనుండియు పూర్ణముక్తియేయగుచో దుష్టులకది భగవంతు డనుగ్రహించు ప్రసాదమేయగును. వారు మృతినందు నపుడు శరీరములనుండియు, దుష్టత్వము నుండియుకూడ వారి యాత్మకు ముక్తి లభించును. కానిఆత్మ నిత్యమని తెలిసికొనియుం టిమి. మరియు ఆఆత్మ ముక్తినందుటకు సాధ్యమైవంతవఱకు పరి పూర్ణవంతమును విజ్ఞానవంతమును అగుటయే ఏకైకమార్గము అని గ్రహించితిమి. ఏలన తన విద్యను తన సంస్కారమును మాత్రమే ఆత్మ తనతోడ ఉత్తరలోకమునకు తీసికొని పోజా లును. మృతుడగు మనుష్యునకు పరలోక యాత్రారంభమున మహోపకారకరములుగాని మహానర్థదాయకములుగాని యుండునవివియే, ఏలయన నరుడుమృతినొందునపుడు జీవితకాల మున తనను రక్షింపుచువచ్చిన దైవతమునో, లేక, తనకు మార్గదర్శియై నడపు దేవదూతనో అనుసరించి పోవును. మృతులందరునుచేరి తమసుగూర్చిన న్యాయవిచారణ జరుగు ప్రత్యేకస్థలమునకును అచటినుండి తన యోగ్యతల ననుసరించి ఫలానుభవమునుపొందు లోకమునకును తోడ్కొని పోబడును. అచట నిర్ణీతకాలము గడపిన యనంతరము అతడు వేఱొక మార్గదర్శి ననుసరించి వెనుకకు తీసికొనిరాబడును.

అటుతరువాత పితృలోకమును గూర్చియు అందు

జీవాత్మ లనుభవించు అవస్థలను గురించియు గ్రీకుల శాస్త్రములు పురాణములు మొదలగువాని కనుసరణములగు సంగతులను తెలిపి సోక్రటీసు ఇట్లనెను. "బుద్ధిమంతుడెవడును ఈవిషయముల సరిగా వానివర్ణనల ననుసరించి జరుగునవని నొక్కి వక్కాణింపబోడు. ఆత్మనిత్యమును అమృతమునవిరుజునై నది; గాన పరలోకములందు దానియవస్థలు ఆవర్ణనల వలన సూచింపబడెనని మాత్రము తెలిసికొనిన చాలును. శరీర భోగములును శృంగారములును తనకు హానిచేయునేగాని మేలు చేయునవికావు; గాన తుచ్ఛములుగనెంచి ఈజీవితమున వైరాగ్యము పూనునరుడు తన యాత్మనుగురించి ఉత్సాహియై యుండుటకు కారణముగలదు. శరీరసుఖములు, అలంకారములు మొదలగువానికి మారుగా విద్యానందమునకై తీవ్రముగ పాటుపడుచు ఆత్మకర్హములగు నిగ్రహము, న్యాయవర్తనము, సాహసము, స్వాతంత్ర్యము, సత్యము, మొదలగు నలంకారములతో తన యాత్మను అలంకరింపజూచునతడు తన యదృష్ట మెచ్చటి కాహ్వానించిన అచ్చోటికి పోవుటకు సంసిద్ధముగ నుండును. పరలోకయాత్రకై మీరందరును మీ మీ సమయములు వచ్చినపుడు భవిష్యత్కాలమున నెప్పుడో ప్రయాణములు కట్టవలసియుండును. కాని నన్నే విధి ఇప్పుడే పిలుచుచున్నది. నేను స్నానముచేయు సమయమైనది. విషమును త్రాగుటకు పూర్వము స్నానము చేయుటమంచిది. నామృత కళేబరమునకు స్నానముచేయించు శ్రమ మీకును తగ్గగలదు."

చమత్కారముగను ఉత్సాహముతోడను సోక్రిటీసు ఇట్లు సంభాషణమును ముగించునపుడు క్రీటోయను నతడు "సోక్రటీసూ! మీబిడ్డలను గురించిగాని ఇంక నితరవిషయము లను గురించిగాని నీస్నేహితులకును నాకును నీయాదేశము లేవయినగలవా? యుత్తమమార్గమున మేము నీకెట్లు సేవ చేయగలమో చెప్పుము." అని అడిగెను.

ఆ దే శ ము.

సోక్రటీసిట్లు ప్రత్యుత్తర మొసగెను; "మిత్రమా! క్రీటో! నేను సదా మీకు చెప్పుచున్నవిధాన వర్తింపుడు, చాలును. మీయాత్మలగూర్చి శ్రద్ధ వహించుడు. మీరిప్పుడు వాగ్దాన ముల నేమియుచేయ నక్కఱలేదు. మీరు కావించు సర్వము వలనను నాకును నాయాత్మకును మీకునుగూడ ఉపకారము లభింపగలదు. అట్లుగాక ఈనాడును పూర్వమును మన తర్క వాదనలందు చెప్పుకొనుచువచ్చిన జీవనపథమును అనుసర్తింపక మీ అత్మలగూర్చి అశ్రద్ధ వహించువారలైతిరేని మీ రిప్పుడెన్ని వాగ్దానములు చేసినను అవెంతఘనము లయినను ఇసుమంతయు ఫలము చేకూఱబోదు."

క్రీటో మఱలనిట్లు ప్రశ్నించెను. "మాశక్తిగొలంది చేసెదముగాక; సరే నిన్నెట్లు సమాధి చేయుమందువు?"

సోక్రటీసు వాని మందబుద్ధికి వెఱగుపడి సరసోక్తులతో నిట్లనెను;"మీయిష్టముచొప్పున చేయుడు. కానిమీరుమాత్రము

మొట్టమొదటగా నన్ను పట్టుకొనవలయునుసుమా! నన్నుమాత్రము జారిపోనీయకుడు ! [అచటి వారినిచూచి నవ్వుచు] మిత్రములారా ! నేను మీతో ప్రసంగించుచు మీ వాదముల విమర్శించుచు నుండిన సోక్రటీసునని క్రీటోకు విశ్వాసము గలిగించలేకున్నాను. కొలదిసేపటిలో శవముగా దాను చూడనున్న ఈశరీరమే నేనని అతడు భావించి తాను నన్నెట్లు పాతిపెట్టుటోయని విచారింపుచున్నాడు! నేను విషమును త్రాగిన యనంతరము మీతోడ నిలువబోననియు దివ్యానందము ననుభవింప వెడలిపోదుననియు మీకు రుజువుచేసి మీకును నాకును సంతుష్టిని సంపాదింపనెంచి తెలిపిన సిద్ధాంతవాదనలన్నియు వీనియెడల పూజ్యములే యైయున్నవి. క్రీటో నాయభియోగ విచారణకాలమున నాకుజామీనుదారుడైయున్నాడు మీరిప్పుడు నాకు జామీనుదారులై యుండగోరెదను. నేనెక్కడికిని పారిపోక నిలిచియుందునని అతడు జామీ నిచ్చియున్నాడు. నేను మృతుడనై వెడలిపోదుననియు మీతోడ నుండననియు మీరిప్పుడు జామీనియ్యవలసియున్నది. అప్పుడు నామరణమును గూర్చిన యారాటమును ఇతడు తగ్గించుకొనగలడు. నాకళేబరమును తగులపెట్టుటో పాతిపెట్టుటో జరుగునప్పుడు నేను దుర్భరబాధలను అనుభవించుచుంటినని భావించి అతడు శోకింపక ఓర్చుకొనగలడు. మరియు నాఅంత్యక్రియల సమయమున తాను క్రిందపెట్టునది స్మశానమునకు మోసుకొని పోవునది పాతిపెట్టునది సోక్రటీసునే అనిచెప్పుటనుమానవలెను!

మిత్రమా క్రీటో! అపార్థమగునటుల మాటలాడుట దోషము గుటేగాక ఆత్మ కనర్థమును గూడ సమకూర్చును సుమీ! నీవు ఉత్సాహమును బూనుము. నాశరీరమును పాతిపెట్టు చుంటినని చెప్పుము. నన్ను గాదు; ఈ కళేబరమును నీయిచ్ఛ వచ్చిన తీరునను నీకు మంచిదని తోచినట్టి విధమునను పాతివేయుము."

ఈపలుకులతో సోక్రటీసు లేచి స్నానపుగదిలోనికి పోయెను. అచ్చటనున్నవారు, తాము వినిన బోధలనుగూర్చి ముచ్చటించుకొనుచు రానున్న మహాదాపదనుగూర్చి శోకింప దొడంగిరి. తండ్రికి మరణ మాసన్నమైయున్న తరుణమున చిన్నబిడ్డలు దిక్కులేక అల్లాడు విధాన విలపింప సాగిరి. స్నానానంతరము సోక్రటీసు కొడుకులు (ఇద్దరు పసివారు ఒకడు పెద్దవాడు) వారికుటుంబపు స్త్రీలతోగూడి వచ్చిరి. వారికేదో హితబోధలుచేసి పంపివేసి, సోక్రటీసు తిరిగివచ్చి యితరులకడ గూర్చుండెను. విషమునిచ్చు రాజభటుఁడు సోక్రటీసు నెదుటికివచ్చి "మహానుభావా! అందరివలె నీవు నన్ను దూషింపవని నేనెఱుగుదును. అధికారులు నియమించుటచేత నేను విధిలేక వారికి విషము ద్రావనిచ్చినపుడు వారు నాపై గోపించి తిట్టెడివారు. ఇక్కడికి వచ్చిన వారిలోనెల్ల మీరు మహోత్తములు, సాధుపుంగవులు మహానుభావులు; నే నెరుగుదును. మీరు నాపైకినియకుఁడు. ఇందు దోషమెవరిదో మీకెఱుకయే. నేను సెలవుదీసికొందును. రానున్నదానిని

సాధ్యమైనంత ఓరిమితో భరింపుడు. నేనెందుకు నియమింపబడి యుంటినో నీకు తెలిసియే యున్నది." ఇట్లనుచు నావురని ఏడ్చుచుచు అతడు వెడలిపోయెను. సోక్రటీసు వాని పైపు జూచుచు, "మంచిది! నీవు చెప్పిన వడువున చేసెదను." అనుచు అక్కడి వారికై తిరిగి ఇట్లనెను. "ఈ మనుజుడెంతటి సాదర మతి గలవాడో చూడుడు! నేనిక్కడ ఉన్నంత కాలము అతడు తరచుగా నన్ను జూడవచ్చుచుండును. ఒకొక్కప్పుడు నాతో మాటలాడేవాడు. చాలబుద్ధిమంతుడు. ఇప్పుడు జూడుడు. ఎంతటిసానుభూతితో నాకై శోకించుచున్నాడో! సరే క్రీటో అతడు చెప్పినటుల చేయుదముగాక సిద్ధముగానుండెనేని విష మును దెమ్మనుము. సిద్ధముగ లేదా ఆయత్తము చేయు మనుము."

అంతట క్రీటో ఇట్లు దీనాలాపము లాడసాగెను. "ఆగుము సోక్రటీసూ! సూర్యుడింకను పర్వతముల పైగ నున్నాడు అస్తమయముకాలేదు. మఱియు విషము త్రాగు వారు సాధ్యమైనంత యాలస్యముగా త్రాగుదురు. అలోపుగ భోజ్యపానీయముల తృప్తిగ నారగించుటయు ప్రియ మిత్రు లతో వినోదముల సల్పుజూచుటయు నే నెఱుగుదును. కావున నీవుతొందరపడకుము. ఇంకను సమయముగలదు."

ఈ పలుకు లాలకించి నిశ్చలచిత్తముతో సోక్రటీసిట్ల నెను; "నీవు సూచించినవారు సహజముగా నటుల జేయు దురు. అరీతిగా వర్తించుట తమకు లాభకరమని, పాపము

వారు తలపోయుదురు. సహజముగా నే నటుల తలచువాడ గాను. కొంచెమాలస్యముగా విషము త్రావుటవలన లాభ ముండునని నే నెంచజాలను. అంతటి లుబ్ధత్వముతో జీవిత మును పొడిగించుకొనుటయందు నాకు నిరసనభావముగలదు. కాబట్టి నామాటను నిరాకరింపకుము."

అపుడు క్రీటో దాపున నిలచియున్న సేవకుని సైగనను సరించి విషపుగిన్నెతో రాజభటుడే తెంచెను. సోక్రటీసు వానిని చూచి, "అబ్బీ! నీకీవిషయములు బాగుగ తెలియును. నే నేమి చేయవలసి యుండునో చెప్పుమ"ని అడుగ నతడు "మీరు దీనిని త్రావి కాళ్ళు బరువెక్కువఱకును ఇటు నటు తిరుగ వలయును. పిమ్మట పరుండవలెను. అప్పుడు విషము దానిపని నది చేయును." అనుచు విషపుగిన్నె నందించెను. సోక్రటీసు మందహాసముతో దానినంది పుచ్చుకొని ఇసుమంతయుతొట్రు పాటులేక నివర్ణుడుగాక విచారసూచనా రహితుడై భటుని వైపు దృష్టినిలిపి "దీనినుండి కొంచెము తర్పణగా విడుచుటకు నీవేమందువు; నే నటుల విడువవచ్చునా లేదా?" అని యడి గెను. "సరిగా చాలుననిమే మెంచునంత యేసిద్ధముచేయుదును"ని అతడు చెప్పగా సోక్రటీసు "తెలసినది. నా ఈయాత్ర క్షేమ కరముగ సాగుగాక యని నేను దైవప్రార్థనచేయవచ్చు నను కొంటాను. అటులచేయుట విధి. అంతే నాప్రార్థన. తథాస్తు!" అనుచు విషపుగిన్నెను పెదవుల దాపునకెత్తి శాంత్యానంద ములు మోమున మెఱయ ఈషన్మాత్రము విషాదమును చూపక ఆ విషమును గ్రోలినాడు!

అంత్యము.

ఇంతవఱకు మదిని చిక్కబట్టుకొని అచ్చోగూర్చుండి

యున్నవారు దుఃఖము నాపజాలక కన్నీరు వరదలై పాఱ శోకింపగడగిరి. సోక్రటీసు సుస్థిరచిత్తముతో వారలం జూచి, "మిత్రములారా! మీరేమి చేయుచుంటిరి? ఈ తీరున వేలలై విలాపము గావింతురనియేగదా స్త్రీల నావలకుబంపి వేసితిమి' నిబ్బరము చూపుడు! సాహసముతో నోర్చుకొనుడు! నరుడు ప్రాణము విడుచునపుడు నిశ్శబ్దముగా సర్వశాంతముగా నుండవలయు నందురు." అనెను. ఈ పలుకు లాలకించి లజ్జచే నచ్చటి వారొకింత నెమ్మదిగ కూర్చుండిరి. సోక్రిటీ సంతట లేచి యిటునటు తిరుగసాగెను. కొంతసేపటికి కాళ్ళు బరువెక్కెనని చెప్పి విషము నిచ్చినబంటు యొక్క సన్నల ననుసరించి వెల్లికిల పరుండెను. ఆభటుడు తడవతడవకు వాని పాదములను కాళ్లను పరీక్షించుచు కొంతసేపటికి గట్టిగ నొక్కి స్పర్శ తెలియుచుండెనాయన సోక్రటీసు లేదనెను.

క్రమక్రమముగా పాదములు,పిక్కలు, తొడలు, పొ[illegible] కడుపువఱకును స్పర్శజ్ఞానముపోయి చలుపలుగ్రమ్మిబిగియుచు వచ్చెను. హృదయమున చలువలు సోకినవి. 'ముగిసెను' అను పలుకు సోక్రటీసునోట తుదిని వెలువడెను! ఇట్లుగ్రీసువీరుడును లోకైక ఖ్యాతిగన్న ప్రాచీన తత్వదర్శియు తనపేర నొకబోధ నా విధానమును ప్రపంచమునకు ప్రసాదించిన మహాత్ముడును ఇక్కటులకు వెఱువక తాజెప్పినటుల వర్తించిన ధీరుడును ఈ మర్త్యలోకమును వీడి భౌతిక జగములోనివారిని మాత్రమే స్పృశింపజాలు మృత్యువును అతిక్రమించి, మృత్యుంజయుడై అమరలోకము నలంకరింపబోయెను.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.